# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :300 (కాంప్లిమెంటరీ కాపీ)శుక్రవారం శనివారం03 ఆగస్టు2024 పేజీలు : 12 Digital Edition


## 300 దాటిన వయనాడ్ మృతుల సంఖ్య

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:**




కేరళలోని వయనాడ్‌లో ప్రకృతి సృష్టించిన విలయంలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 300 దాటింది. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఇప్పటి వరకు 308 మంది చనిపోయినట్టు అధికారులు నిర్ధారించారు. డ్రోన్ ఆధారిత రాడార్ సాయంతో నాలుగో రోజు కూడా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ విలయంలో 200 మందికిపైగా గాయపడ్డారు. భారీ వర్షాలు, ఘటన జరిగిన ప్రాంతానికి సజావుగా వెళ్లే పరిస్థితులు లేకపోవడం, భారీ పరికరాల కొరత వంటివి సహాయక చర్యలను ఆటంక పరుస్తున్నాయి. పేరుకుపోయిన బురద, నేల కూలిన వృక్షాలు, భవనాలను తొలగించడం కష్టంగా మారింది. ఇండియన్ ఆర్మీ, ఎన్‌డీఆర్ఎఫ్, కోస్ట్‌గార్డ్, ఇండియన్ నేవీ బృందాలు ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాలుపంచుకుంటున్నాయి. ఒక్కో బృందంలో ముగ్గురు స్థానికులు, అటవీశాఖ అధికారి కూడా ఉన్నారు. మొత్తం 40 బృందాలు ఆరు జోన్లుగా విడిపోయి సెర్చ్ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయి.

## అభినందించిన ఏపీ సీఎం



**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:**

మిస్ యూనివర్స్- ఇండియాకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తరపున అర్హత సాధించిన చందన జయరాం అనే యువతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఇవాళ (శుక్రవారం) సచివాలయంలో కలిశారు. కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురం మండల పరిధిలోని ఎంకే పురంనకు చెందిన చందనా జయరాం ఇటీవల హైదరాబాద్ నగరంలో నిర్వహించిన పోటీల్లో మిస్ యూనివర్స్ ఇండియాకు ఏపీ తరపున ఎంపికయ్యారు. ముంబైలో జరిగే మిస్ యూనివర్స్ ఇండియా పోటీల్లో ఏపీ నుంచి చందనా జయరాం పాల్గొనబోతున్నారు. కుప్పం నుంచి చందనా జయరాం మిస్ యూనివర్స్- ఇండియా పోటీలకు అర్హత సాధించడంపై సీఎం నారా చంద్రబాబు నాయుడు సంతోషం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్**



విశాఖపట్నం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకోసం.. వైఎస్సార్సీపీ అభ్యర్థిగా సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఖరారయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్ణయం ప్రకటించారు. క్యాంప్ కార్యాలయంలో ఉమ్మడి విశాఖ జిల్లా నేతలతో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. అభ్యర్థి ఎంపికపై నేతల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టారు. పలువురి పేర్లు పరిశీలించి.. చర్చించిన తర్వాత బొత్స పేరును ప్రకటించారాయన. ఈ భేటీలో వైఎస్ఆర్సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, నాయకులు హాజరయ్యారు.

## నూతన మద్యం పాలసీ రూపకల్పన

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:**



నూతన మద్యం పాలసీ రూపకల్పనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొత్త విధానం రూపకల్పనకు వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఈమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్షించిన అనంతరం ఈ నిర్ణయం ప్రకటించారు. ఆరు రాష్ట్రాల్లో అధ్యయనం కోసం అధికారులతో కూడిన నాలుగు బృందాలను ఏర్పాటు చేసింది ఏపీ సర్కార్. ఒక్కో బృందంలో ముగ్గురు చొప్పున అధికారులు ఉండనున్నారు. రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు నాలుగు బృందాలు వెళ్లనున్నాయి. ఆయా రాష్ట్రాల్లోని ఎక్సైజ్ పాలసీ, మద్యం షాపులు, బార్లు, లిక్కర్ ధరలు, మద్యం కొనుగోళ్లు, నాణ్యత, చెల్లింపుల విధానం, డిజిటల్ పేమెంట్ అంశాలపై ఈ బృందాలు అధ్యయనం చేస్తుంది.

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన గద్వాల ఎమ్మెల్యే

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్**



సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేరుకున్నారు. కాగా, నిన్న ఎమ్మెల్యే బండ్లతో మంత్రి జూపల్లి చర్చలు జరిపిన విషయం తెలిసిందే. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్తో భేటీ అయినట్టు తెలుస్తోంది. అయితే, ఇటీవలే తాను తిరిగి బీఆర్ఎస్లో చేరుతానంటూ బండ్ల కామెంట్స్ చేశారు. దీంతో, రంగంలోకి దిగిన మంత్రి జూపల్లి.. బండ్లతో చర్చ జరిపారు. ఈ క్రమంలోనే ఆయన మళ్లీ హస్తం పార్టీలోకి వస్తున్నట్టు సమాచారం.

# కొలువుల జాతర

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్**



రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి తెలంగాణ సర్కారు ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించింది. ఉద్యోగ ప్రకటనలు ఎప్పుడు వెలువడేదీ, పరీక్షలు ఎప్పుడు నిర్వహించేదీ స్పష్టమైన కాలపరిమితితో కూడిన షెడ్యూలును అసెంబ్లీలో శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క వెల్లడించారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి తెలంగాణ సర్కారు ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించింది. ఉద్యోగ ప్రకటనలు ఎప్పుడు వెలువడేదీ, పరీక్షలు ఎప్పుడు నిర్వహించేదీ స్పష్టమైన కాలపరిమితితో కూడిన షెడ్యూలును అసెంబ్లీలో శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క వెల్లడించారు. గ్రూప్-1, 2, 3 సర్వీసులతో పాటు పోలీసు, సింగరేణి, గురుకుల, వైద్య విభాగాల ఉద్యోగాలతో పాటు ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులు ఇందులో ఉన్నాయి. యూపీఎస్సీ, స్టాఫ్ సెలెక్షన్ కమిషన్(ఎస్ఎస్సీ) తరహాలో ఈ క్యాలెండర్ను ప్రభుత్వం రూపొందించింది. భర్తీ చేసే ఉద్యోగాల సంఖ్య, ఇతర వివరాలను ఉద్యోగ ప్రకటన (నోటిఫికేషన్)ల్లో వెల్లడించనుంది. ప్రభుత్వం ఇప్పటికే జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్ ప్రధాన పరీక్షల సమయానికి కొత్తగా మరో గ్రూప్-1 ప్రకటన జారీ చేయనుంది. జీవో నం.55లోని 19 ప్రభుత్వ విభాగాలు, తత్సమాన స్థాయి పోస్టులతో పాటు యూపీఎస్సీ తరహాలో అటవీ విభాగంలోని సహాయ కన్జర్వేటర్(ఏసీఎఫ్) పోస్టులకు కలిపి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఉంటుందని ఉద్యోగ క్యాలెండర్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. వచ్చే ఏడాది కొత్త గ్రూప్-2, 3 ఉద్యోగ ప్రకటనలు వెలువడనున్నాయి.

## జాబ్ క్యాలెండర్ బోగస్ అంటూ నినాదాలు



**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:**

తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ గురించి గన్పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన తెలిపారు. జాబ్ క్యాలెండర్ బోగస్ అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. నిరుద్యోగులను మభ్యపెట్టలేరని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ బోగస్.. ఉద్యోగాలు లేవు. తెలంగాణ యువత కాంగ్రెస్కు బుద్ధి చెబుతుందని హెచ్చరించారు.నిరుద్యోగులను రెచ్చగొట్టి కాంగ్రెస్ గెలిచిందంటూ కేటీఆర్ ధ్వజమైతారు. జాబ్ క్యాలెండర్పై అసెంబ్లీలో చర్చించాలని విజ్ఞప్తి చేసినా కానీ కనీసం రెండు నిమిషాలు కూడా మైకు ఇవ్వలేదని దుయ్యబట్టారు. యువతను కాంగ్రెస్ మోసం చేస్తోందన్న కేటీఆర్. రాహుల్ గాంధీ, రేవంత్ అశోక్నగర్కు వస్తే యువత తరిమేస్తుందంటూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## ఆత్మహత్య చేసుకోవడానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచల పట్టణంలో చర్ల రోడ్డు నందు గల తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ,కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసి గ్రూప్ చదువుతున్న కట్టం ఆశ్రిత,తల్లి గోపమ్మ. కొత్త మరేడుబాక గ్రామం, దుమ్ముగూడెం మండలం అనే విద్యార్థి ఆత్మహత్యాయత్నం. ఆత్మహత్యాయత్నాన్ని గల వివరాలు. నాతోటి సెకెండ్ ఇయర్ విద్యార్థులు ర్యాగింగ్ చేస్తూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు.అసలు మీకు ఇక్కడ సీటు ఇచ్చింది ఎవరు? మీ లాంటివారు ఇక్కడ చదువు కోకూడదు అని మాట్లాడుతూ మమ్మల్ని బాగా ఇబ్బంది పెడుతున్నారు. ఇది నా ఒక్కదానికే కాదు నాతో పాటు చదువుతున్న జూనియర్స్ కూడా ఇదే పరిస్థితి వాళ్ళు ఎవరు కూడా చెప్పు కోలేకపోతున్నారు. ఈ విద్యా సంస్థల్లో ఇలా జరుగుతుందంటే ఎవరు కూడా నమ్మరు అందుకోసమే మిగతా విద్యార్థులు ఎవరు కూడా చెప్పుకోలేక లోలోపల కుమిలి పోతున్నారు. తల్లిదండ్రులు చెప్పినా మీరు చదువుకోలేక ఈ విధంగా మాట్లాడుతున్నారని అనుకుంటారు. ఈ విషయం మా అమ్మకి చెప్పిన పట్టించుకోలేదు. సీనియర్స్ చేస్తున్న అరాచకాలు వలన తట్టుకోలేక నేను ఆత్మహత్య చేసుకుందామని నిర్ణయించుకున్నాను.అని ఆశ్రిత చెప్పిన మాటలు.మీ అమ్మాయికి జ్వరం వచ్చింది హాస్పటల్లో జాయిన్ చేశామని పేరెంట్స్ కి ఫోన్ చేసి చెప్పారు. పూర్తిస్థాయిలో కథ అల్లుకొని తల్లిదండ్రులపై నెట్టేసి తప్పించుకుందామని ప్రిన్సిపల్ ప్రయత్నం చేస్తుంది అని నాయకులు ఆరోపిస్తున్నారు.అలాగే స్థానికంగా ఉన్న ఆర్సిఓ హాస్పిటల్ కి హడావుడిగా వచ్చి పైపై నా సమాచారం తీసుకొని వెళ్ళిపోయినా ఆర్సిఓపై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## విజయవంతమైన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



వైరా మున్సిపాలిటీ పరిధిలోని వైరా 11 అంగన్వాడి కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.దీనిలో భాగంగా ఏడవ నెల ఎనిమిదో నెల తొమ్మిదో నెల గర్భిణీలకు తల్లిపాల యొక్క ప్రాముఖ్యత గురించి పాలిచ్చే విధానం గురించి తెలియపరచడం జరిగింది.గర్భిణీలు తీసుకునే ఆహారం బాలింతలు తీసుకొనే ఆహారం జాగ్రత్తలు కిశోర బాలికల నుంచి వాళ్ళు సరైన ఆహారం తీసుకోవాలని వారికి ఏసీడీపీఓ దనమ్మ తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వైరాలోని మురలీకృష్ణ హాస్పిటల్ లో డెలివరీ అయిన బాలింతలు మరియు డెలివరీకి ఉన్న గర్భిణీలతో ముర్రుపాలు యొక్క ప్రాముఖ్యత గురించి అవి తాపిచటం వల్ల తల్లికి బిడ్డకి జరిగే ప్రయోజనాల గురించి మరియు గర్భిణీలు డెలివరీ అయిన వెంటనే గంటలోపులోనే సాధ్యమైనంత తొందరగా తల్లిపాలు పట్టాలని వాళ్ళకి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే పిల్లల బరువులు ఎత్తులు చూసి వారికి టి హెచ్ ఆర్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మాలతి ఏ సి డి పి ఓ ధనమ్మ అంగన్వాడి టీచర్ జ్యోతి ఆశ కార్యకర్త గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డ పుట్టిన అరగంట వ్యవది లోనే తల్లి పాలు పట్టించాలి

వినాయక్ నగర్ సబ్ సెంటర్ ఏఎన్ఎం మంగ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని పుట్టిన అరగంట వ్యవది లోనే బిడ్డకు తల్లిపాలు పట్టించాలని వినాయక్ నగర్ సబ్ సెంటర్ ఏఎన్ఎం మంగ అన్నారు.శుక్రవారం తల్లి పాల వారోత్సవాలలో భాగంగా వాజ్పేయి నగర్ అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాల గురించి ఆమె అంగన్వాడీ టీచర్లతో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బస్తీలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. బిడ్డ శారీరక, మానసిక వికాసానికి తల్లిపాలు దోహదపడతాయని ప్రసవం జరిగిన జరిగిన అరగంట వ్యవధిలోనే బిడ్డకు తల్లిపాలు పట్టించాలన్నారు. ముర్రుపాలు బిడ్డ వ్యాధినిరోధక శక్తి పెరుగుదలకు దోహదపడుతుందని ఆమె తెలిపారు. ఆరునెలల వరకు తల్లిపాలనే ఆహారంగా ఇస్తే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుందని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రమాదేవి,సంధ్య రాణి,ఆశావర్కర్లు, సరిత,యాకలక్ష్మి,ఝాన్సీ,స్వరూప,జ్యోతి,ఆయా గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ భూ సమస్యలు సకాలంలో పరిష్కరించాలి.అదనపుకలెక్టర్జి.వి.శ్యామ్ప్రసాద్ లాల్

ప్రజా గొంతుక న్యూస్/ఎలిగేడు



మండలంలోని పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు ,భూసేకరణ, వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు.మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమం కింద అదనపు కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సమావేశంలో ఎలిగేడు మండల తహసిల్దార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ తీర్పుపై హర్షం వ్యక్తం చేసిననవతరం సంఘం



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

ఎస్సీ రిజర్వేషన్ ఏ బి సి డి ల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు నుండి తీర్పు వచ్చిన సందర్భంగా ఎర్రుపాలెం మండలం నవతరం సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా నవతరం సంఘం అధ్యక్షులు కోట లోకేష్ మాట్లాడుతూ ఏ బి సి డి ల వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు ధర్మాసనం న్యాయమూర్తులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా 30 సంవత్సరాలుగా అవిశ్రామంగా పోరాడిన మంద కృష్ణ మాదిగ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ మంద కృష్ణ మాదిగ ని అభినవ అంబేద్కర్ గా వారు కొనియాడారు మంద కృష్ణ మాదిగ లేకపోతే ఈ వర్గీకరణ అంశం పూర్తి అయ్యేది కాదని. అలాగే రిజర్వేషన్ పోరాటంలో పాల్గొన్న ఎంఆర్పిఎస్ నాయకులందరికీ మరొక్కసారి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవతరం గ్రూపు కార్యదర్శి మేకల రమేష్ (గ్రామీణ వైద్యులు ) నవతరం గ్రూపు కోశాధికారి ఎల్లంకి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

ఎస్సీ ఎస్టీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుండి ఎదురుచూస్తున్న వర్గీకరణ ను సుప్రీంకోర్టు ఆమోదిస్తూ రాష్ట్రాలకు అధికారాలిస్తూ తీర్పునివ్వడం శుభ సూచకమన్నారు. సుప్రీం కోర్టులో వర్గీకరణకు అనుకూలంగా తీర్పు రావడం ఎన్నో ఏళ్ల నుండి వెనుకబడ్డ ఎస్సీ ఎస్టీ కులాల తో పాటు ఉపకులాలకు ఈ వర్గీకరణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పార్లమెంటులో ఈ వర్గీకరణ ఆమోదించాలని వారు కోరారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఎస్సీ ఎస్టీ వర్గీకరణ సక్రమంగా జరగాలని అన్నారు. ఈ వర్గీకరణ రాజకీయ ,ఉద్యోగ, ఉపాధి రంగాలతో పాటు ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో కూడా అమ్మలు అయ్యే విధంగా ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు చూడాలన్నారు. ఒక తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా వర్గీకరణ చట్టాన్ని ఉభయసభలలో పకడ్బందీగా అమలు అయ్యేలా చూడాలన్నారు. రాజకీయ స్వార్థాల కోసం ఎస్సీ ఎస్టీలను మళ్లీ వెనుకబాటు తనం వైపు నెట్టాలని చూస్తే రానున్న రోజుల్లో ఆయా పార్టీలకు తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య బలిజ రాజారెడ్డి బద్ది మురళి ఉయ్యాల శోభన్ పసుల కృష్ణ ప్రసాద్ సామల వేణుగోపాల్ బోలె గంగాధర్ పురుషోత్తం తదితరులు ఉన్నారు.

## సిపిఐ ఎం ఎల్. ( మాస్ లైన్ )ఆధ్వర్యంలో ధర్నా



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన (ఆరు గ్యారెంటీలు) వాగ్దానాలు కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఇల్లు, ఇళ్ల స్థలాలు, రైతు భరోసా, ధరణి సమస్యల అమలుకై,బోనకల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రతినిధి బృందం సమస్యలతో కూడిన వినతిపత్రం తహశిల్దార్ కు అందజేశారు ఈ సందర్భంగా ధర్నానుద్దేశించి, పార్టీ జిల్లా నాయకులు కోలేటి నాగేశ్వరరావు, వైరా డివిజన్ కార్యదర్శి కె అర్జునరావు ప్రసంగిస్తూ, పేద ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నారని అన్నారు. తాము వృద్ధులవుతూ, తమ పిల్లలు పెరిగి పెద్దవాళ్లై, పెండ్లిల్లయి, వేరుపడి, ఇరుకుగా బతుకుతున్న పేద జీవులు వీటికోసం అలమటిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసిందని, ఆరు గ్యారంటీలు,ఇంకా ఎన్నో హామీలు మేనిఫెస్టోలో ఇచ్చిందని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలు పూర్తి కావస్తుందని,ఇచ్చిన వాగ్దానాల అమలులో తాత్సారం కన్పి స్తుందని ఆయన అన్నారు. రైతాంగ రుణాలను రద్దు చేయాలని, కొత్త రుణాలు ఇవ్వాలని, పంటల బీమా పథకం జులై,ఆగస్టు నెలలోనే అమలు చేయాలని, వాస్తవ సాగుదారులందరికీ రైతు భరోసా అందాలని, 20 ఎకరాల లోపు ఉన్న వారిని ఎంపిక చేసి పది ఎకరాల వరకు రైతు భరోసా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కౌలు రైతుల గుర్తింపునకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని, ధరణి సమస్యల వెంటనే పరిష్కరించాలని, వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12000 రూపాయల జీవన భృతిని వెంటనే అమలు చేయాలని, జీవన వేయానికి అనుగుణంగా పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు,ఇతర అసంఘటిత కాంట్రాక్టు కార్మికులకు సెలవులతో కూడిన కనీస వేతనాలను అమలు చేయాలని, స్కాలర్షిప్స్ ను, ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని, నిరుద్యోగ ఖాళీలపై శ్వేత పత్రం ప్రకటించి, జాబు క్యాలండర్ విడుదల చేయాలని, పో డు సాగుదారులందరికి పట్టాలను సాగు హక్కులను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు కులేటి నాగేశ్వరరావు పార్టీ మధిర సబ్ డివిజన్ కార్యదర్శి ఎలదండి బాబు, మధిర డివిజన్ నాయకులు పాశం అప్పారావు,పార్టీ బోనకల్, కొణిజర్ల మండలలా సంయుక్త కార్యదర్శి తడకమళ్ల సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సంపూర్ణ న్యాయం చేయాలి

గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని గిరిజన విద్యార్థి సంఘం ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు సముచిత న్యాయం చేయాలని అన్నారు.ప్రత్యేకంగా గిరిజన ఆశ్రమ,గురుకుల పాఠశాలలో అర్హత కలిగిన అధ్యాపకులను నియమించి విద్యార్థులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. పాఠశాలలో సరిగ్గా విద్యార్థులకు విద్యాబోధన చేసే అధ్యాపకులు లేకపోవడం బాధాకరమని తెలిపారు. ముఖ్యంగా విద్యాపట్ల ఉన్నతాధికారులు చొరవ తీసుకోని త్వరలోనే ఖాళీగా ఉన్న పోస్టులను పాఠశాలలో భర్తీ చేసి అర్హత కలిగిన అధ్యాపకులను నియమించాలని సూచించారు.అప్పుడే విద్యార్థులకు న్యాయం జరుగుతుందని, భావి భవిష్యత్తుకు పునాది వేయవలసిన విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడొద్దని శ్రీనివాస్ నాయక్ హెచ్చరించారు.ఈసారి ప్రతి విద్యా సంస్థలలో ప్రతి ఒక్క గిరిజన ఆశ్రమా,గురుకుల పాఠశాలలో విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేస్తామని అన్నారు.విద్యార్థులకు 100 శాతం న్యాయం జరిగేలా చూస్తామని రాథోడ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శిగా గంధ మల్ల. బాలయ్య నియామకం

యాదాద్రి భువనగిరి ఆగస్టు 2 ప్రజా గొంతుక ప్రతినిధి

లతెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ నియామక పత్రం శుక్రవారం అందజేశారు గంధ మల్ల బాలయ్య మాట్లాడుతూ. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్ ఉమ్మడి.జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కు. కృతజ్ఞతలు తెలిపారు



## జిల్లా ఇన్చార్జ్ మంత్రిని కలిసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి అయిన కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డితో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం హైదరాబాదులో భేటీ అయ్యారు ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్చం అందజేసి నియోజకవర్గంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు అనంతరం పత్రికల వారితో కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ సమస్యల పరిష్కారం విషయంలో మంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు జువాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకుడు ఎలేటి మహిపాల్ రెడ్డి ఉన్నారు

## ప్రిన్సిపాల్ గా కుందూరు నారాయణరెడ్డి భాధ్యతలు స్వీకరణ



స్వాగతం పలికిన పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ గా కుందూరు నారాయణరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారికి ఏటిపి అనురాగిణి, ఉపాధ్యాయులు,లెక్చరర్స్,విద్యార్థులు వారికి పుష్పగుచ్ఛం అందజేసీ ఘనస్వాగతం పలికి శాలువతో సత్కరించారు. అనంతరం ప్రిన్సిపాల్ కుందూరు నారాయణరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిబాపూలే సొసైటీలో చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది నేడు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని గొప్ప స్థాయిలో స్థిరపడి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ అనురాగిణి,ఫిజికల్ డైరెక్టర్ గడ్డంరామయ్య, ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఆరోగ్యశిబిరం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో జిపి పల్లిలో ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ ఆరోగ్య శిబిరంలో వివిధ చిరు వ్యాధులకు వైద్యం అందించడం జరిగినది. 46 మందిని ఆరోగ్య పరీక్షలు చేయగా అందులో ఇద్దరు జ్వరంతో ఉండగా వారికి వైద్యం అందించడం జరిగినది. ప్రజలకు దోమ తెరలు వాడాలని అవగాహన కల్పించటం జరిగినది. అదేవిధంగా దోసినపల్లి,గుంపెనగుడంలో కూడా ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొయ్యూరు పరిధిలో గల ప్రతి గ్రామంలోనూ ఇంటింటికి తిరిగి ఆశా కార్యకర్తలు ఫ్రైడే డ్రై డే కార్యక్రమం మీద అవగాహన కల్పించారు. మరియు ధోసినపల్లి,గొంపల్లి,జి. పి. పల్లి గ్రామం లో దోమల మందు పైరిత్రం స్పేస్ స్ప్రే చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ మెడికల్ ఆఫీసర్ పి. హెచ్. సి చర్ల, సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మారావు, హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్, మలేరియా టెక్నికల్ సూపర్ వైజర్ రామకృష్ణ, మరియు ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడి కార్యాచరణ నేపథ్యంలో సర్పంచ్ ల ముందస్తు అరెస్ట్



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల మండలంలోని దాదాపు 8 గ్రామాల సర్పంచులను పెండింగ్ బిల్లుల పరిష్కారాన్ని కొరకై అసెంబ్లీ ముట్టడి కార్యాచరణను రూపొందించుకొని హైదరాబాద్ వెళ్లే క్రమంలో రాత్రికి రాత్రి కోరుట్ల పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు ఐదు సంవత్సరాల నుండి గ్రామ అభివృద్ధి తమ ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని ముందుకు తీసుకువెళ్లి అప్పులు చేసి సిసి రోడ్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేసిన సర్పంచులకు చుక్క ఎదురయింది. ఇప్పటికైనా తాము చేసిన అభివృద్ధి కార్యక్రమాల పెండింగ్ బిల్లును ఇవ్వాలని సర్పంచ్లు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షులు మాజీ సర్పంచ్ దారిశెట్టి రాజేష్,పిడుగు సందయ్య, వన తడుపుల అంజయ్య,కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, సిహెచ్ నరసయ్య,దుంపల నరసయ్య,కోరేపు రవి, నూట్పెల్లి గంగరాజు ముత్తయ్యలు ఉన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ఘననివాళులు



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 02/08

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ఎస్సీ ఎస్టీ కుల విభజనకు సుప్రీంకోర్టు అనుకూలంగా ప్రకటన చేసిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ బీఆర్ఎస్ నాయకులు మరియు వివిధ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకుడు అరికెల దేవయ్య మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ చేసిన 30 సంవత్సరాల పోరాట ఫలితమే ఎస్సీ ఎస్టి వర్గీకరణ అని హర్షం వ్యక్తం చేశారు మరియు టిఆర్ఎస్ నాయకులు అరకిల్ల ప్రసాద్ మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ మొదటి అసెంబ్లీ సమావేశంలోనే బిఆర్ఎస్ వర్గీకరణకు కట్టుబడి ఉందని గుర్తు చేశారు ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించినందుకు సంతోషం వ్యక్తం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కొమ్ముల శివ, పసుల ప్రవీణ్ ,కుతాటి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారపల్లి క్రాంతి కట్టయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జాన్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని పి వి కాలనీ కమ్యూనిటీ హాల్ లో జరిగిన ఓసి. ఈపి ఆపరేటర్ మూలికల వైద్యుడు పప్పుల. జాన్ ఉద్యోగ విరమణ కార్యక్రమం సందర్భంగా దంపతులు ఇద్దరికి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాలు కప్పి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎం. పి. టి. సి ల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపూడి. కోటేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు పొలమూరి. రాజు,గణేష్ రెడ్డి, జీవరత్నం,దాసి. వీరభద్రయ్య,వర్మ, సింగరేణి ఏరియా హాస్పిటల్ డాక్టర్ శేషగిరి రావు,ఐ. యఫ్. టి యు నాయకులు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద మాదిగ గా చరిత్రలో. ఏపీ ముఖ్యమంత్రి. నారా చంద్రబాబునాయుడు.



జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ కు అనుకూలంగా తీర్పు..
సంజయ్ కుమార్... టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షులు
అంబేద్కర్ విగ్రహానికి పులా మాల వేసి..

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా మందమర్రి శుక్రవారం

తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి పార్లమెంటు అధ్యక్షులు సంజయ్ కుమార్ . మందమర్రి పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్ ఏ బి సి డి వర్గీకరణ కోసం మాట్లాడుతూ. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2000 సంవత్సరం లో ఉమ్మడి రాష్టంలో ఏబిసిడి వర్గీకరణ చేసి మాదిగ మాదిగ ఉపకులాలకు 22000 మంది కి ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేసి దేశం లోని దళితలకు న్యాయం జరగాలి అని మంద కృష్ణ మాదిగ చేస్తున్న పోరాటనిక్ ప్రయత్క్షంగా చేయతను ఇచ్చినాడు.. నిన్న సుప్రీం కోర్ట్ ఆనాడు చంద్రబాబు వేసిన జస్టిస్ జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ కు అనుకూలంగా తీర్పు..నిచ్చు రాష్టాలకు వర్గీకరణ చేసుకునే పూర్తిస్వేచ్చని ఏడుగురు సభ్యులు తోకూడిన నాయమూర్తులు తీర్పు నీచ్చినారు..ఈ సందర్బంగా..టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో అంబెద్కర్ విగ్రానికి, పూల మాల వేసి స్వీట్స్ పంచి సంబురాలు చేసుకున్నరు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఎండి షరీఫ్ఫా పట్టణ మహిళా అధ్యక్షురాలు ఆర్ జయ, జిల్లా నాయకులు పారుపల్లి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి జూపాక సంధ్య,కవిత. రాష్ట్ర బీసీ సెల్ నాయకులు చాట్ల పల్లి రాజేష్,గణపతి, జయ శంకర్, నరసమ్మ,లావణ్య, రాజేశ్వరి భారతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు గారు



(ప్రజా గొంతుక న్యూస్) ( పోలవరం ప్రతినిధి).

జీలుగుమిల్లి మండలం ములగలంపల్లి గ్రామస్తుడైనా బల్లే రామకృష్ణ కు కొంతకాలం క్రితం రోడ్డు ప్రమాదం జరిగిన తరువాత.. మొదటిసారిగా వారి గ్రామానికి వచ్చినప్పుడు కలిసి ఎమ్మెల్యే గారికి తనగోడు విన్నవించారు... దానికి స్పందించి ఎమ్మెల్యే గారు %=౦% 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తానని మాట ఇచ్చారు... ఈ బిజీ షెడ్యూల్ దృష్ట్యా... తనకి డబ్బులు అందలేదని తెలుసుకోను... నిన్న రాత్రి ఇంటికి పిలిపించి మంచి మర్యాద చేసి... 10,000/- రూపాయలు ఎమ్మెల్యే గారి నాన్న గారు చిర్రి. కృష్ణయ్య మరియు కొడుకు హర్షవర్ధన్ చేతుల మీదుగా బల్లే రామకృష్ణ కు అందించారు...

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

త్వరలో భర్తీ చేసే ఉద్యోగాలలో ఎస్సీలకు ఈ రిజర్వేషన్లు వర్తించేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలి టీ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ





ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఎస్సీలకు వర్గీకరణ చేయాలని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇవ్వడం హర్షణీయమని టీ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం జిల్లా అధ్యక్షుడు పుట్టల శ్రవణ్ కుమార్ మాదిగ అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దశాబ్దాలుగా దళితులు విద్యా, ఉద్యోగ రంగాల్లో అన్యాయని గురవుతున్నారని సుదీర్ఘ పోరాటం లో ఎంతోమంది మాదిగల అమరులయ్యారని, మాదిగలు చేస్తున్న ఉద్యమ పోరాట ఫలితంగానే చిరకాల వాంఛ నెరవేరిందని తెలిపారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ నిమ్న కులాలకు రాజ్యాంగ ఫలాలు అందాలని ఆకాంక్షించాడని ఆయన కృషి ఫలితంగానే న్యాయం జరిగిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా 59 ఉపకులాలకు సమ న్యాయం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీజం వేశారని చెప్పారు. త్వరలో ప్రభుత్వం జాబ్ కేలండర్ ద్వారా భర్తీ చేసే ఉద్యోగాలలో ఎస్సీలకు రిజర్వేషన్లు వర్తించేలా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేయాలని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ను సిఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తామని పేర్కొనటాన్ని స్వాగతిస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు మల్సూర్ మాదిగ, పట్టణ అధ్యక్షుడు పిడమర్తి మధు, చివ్వెంల మండల అధ్యక్షుడు ఎడవెల్లి రాము, ఆత్మకూరు ఎస్, మండల అధ్యక్షుడు బొల్లె అశోక్, జిల్లా నాయకులు సూరారపు నాగయ్య, శ్రీను, బొడ్డు శ్రీను,బొల్లె నర్సయ్య , ఎమ్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మీసాల శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చౌటుప్పల మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ లో పోరుబాట కార్యక్రమంలో వచ్చినటువంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వచ్చినటువంటి 21 సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మున్సిపల్ కార్యదర్శి బండారు నరసింహ ఎం.డి పాషా మాట్లాడుతూ మున్సిపల్ లోని లింగారెడ్డిగూడెంలో స్మశాన వాటిక సంబంధించి స్నానాలు గదులు లేక మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని లింగోజిగూడెం గ్రామంలో సర్వీస్ రోడ్డు స్మశాన వాటిక స్నానాలకు గదులు సీసీ రోడ్డు సౌకర్యం కల్పించాలని తంగడిపల్లిలో 15వ వార్డు ఎస్సీ కాలనీలో డ్రైనేజ్ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని డ్రైనేజీ నిర్మాణం వెంటనే చేపట్టాలని సిసి రోడ్ల నిర్మాణం కూడా వెంటనే పూర్తి చేయాలని అదేవిధంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నాగులకుంట సుందరీ కరణ పనులను వెంటనే ప్రారంభించాలని మినీ ఇండోర్ స్టేడియం గాంధీ పార్క్ అభివృద్ధి పనులను ప్రారంభించాలని పదో వార్డులో బీసీ కమ్యూనిటీ హాల్ ని వెంటనే నిర్మించాలని చౌటుప్పల పెద్ద చెరువు స్మశాన వాటికకు పోవడానికి సిసి రోడ్డు మంజూరైనప్పటికీ పనులు పెండింగ్లో ఉన్నందున వెంటనే పనులు పూర్తి చేయాలని పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ గా చేయాలని బంగారు గడ్డలో స్మశానవాటికలో నిర్మించిన గదులను పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అర్హులైనటువంటి వాళ్లకు పింఛన్లు అందించాలని రేషన్ కార్డులు ఇండస్థలాలు ఇవ్వాలని చౌటుప్పల్ లో గతంలో దివిస్ వారు ఉచిత మంచినీటి సౌకర్యం కోసం నిర్మించిన సెంటర్లను వెంటనే పునరుద్ధరించి ప్రజలకు మంచినీటి అవకాశాన్ని కల్పించాలని అదేవిధంగా 14వ వార్డులోని పాటి మీది ఆంజనేయ స్వామి ఏరియాలో నాలుగు ఫీట్ల మట్టి పోసి మట్టిపై నిర్మించిన మురికి కాలు వల్ల ప్రజలకు ఉపయోగ లేదని తక్షణమే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్ మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల ధర్మయ్య మున్సిపల్ కమిటీ సభ్యులు ఉష్కాల శ్రీనివాస్ బత్తుల దాసు గోషిక కరుణాకర్ బొడ్డు అంజిరెడ్డి భావనపల్లి స్వామి ఎర్ర ఉషయ్య పరిణే ధర్మారెడ్డి బొమ్మ కంటి కృష్ణ నెల్లికంటి నరసింహ కలకుంట్ల శివ చప్పిడి శ్రీనివాస్ రెడ్డి గోష్క స్వామి చికూరి ఈదయ్య ముగుదాల రాములు తూర్పునూరు మల్లేష్ దాసరి ప్రకాష్ గునుకుల మహేష్ గుణమోని రాములు బత్తుల రమేష్ ఎండి పాషా నల్ల రమేష్ ఎండి కాశిం యుగంధర్ రెడ్డి అంతటి లింగమ్మ బొల్లం లక్ష్మమ్మ ఎస్ కే బాబు జాజుల బిక్షపతి దొంకల యాదగిరి అచ్చి నీకిష్టయ్య తూర్పాటి గణేష్ కృష్ణవేణి వాణి నందిని జాల మైసయ్ మందారి నరసింహ బావుండ్లపల్లి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం...

డి.ఎం. అండ్ హెచ్. ఓ. ప్రమోద్ కుమార్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్ అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం%-%1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సంధర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, మన పెద్దపల్లి జిల్లాలో మొత్తం 31 స్కానింగ్ కేంద్రాలు రిజిస్టర్ అయ్యాయని, జిల్లాలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 924 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన విధించబడు తుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు. గత మూడు నెలలుగా జిల్లాలోని 12 స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి 42 ఫారం ఎఫ్ లను ఆడిట్ చేశామని అన్నారు. సమావేశంలో పాల్గొన్న ఐ.ఆర్.సి.ఎస్. జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్ మాట్లాడుతూ, స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా అడ్వైజరీ కమిటిలో ఒక స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ లను రెన్యూవల్ కు సిఫారస్ చేశారు. ఈ సమావేశంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, డిప్యూటి డెమో యస్. వెంకటేశ్వర్లు, పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ బి. వాణిశ్రీ, సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# విలేజ్ నస్పూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలను పట్టించుకోని ఉన్నత విద్యాధికారులు

200 మంది విద్యార్థులకు నాణ్యమైన భోజనం లేక ఎన్నో అవస్థలు

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్






ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా నస్పూర్ విలేజిలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులకు సరైన బెంచీలు లేక కింద కూర్చొని చదువుకుంటున్నారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి డి.శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ సన్నీ గౌడ్ మాట్లాడుతూ.ఊరు నస్పూర్ లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సుమారు 200పైగా విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాల తరగతి గదుల్లో బెంచీలు లేకపోవడంతో విద్యార్థులు నెల పైనే కూర్చొని విద్యాభ్యాసం చేస్తున్నారు.విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కూడా లేని పరిస్థితి. పాఠశాలలో వాష్ రూమ్స్ లేక విద్యార్థినిలు చాలా ఇబ్బంది పడుతున్నారు.తాగడానికి మంచినీరు సదుపాయం కూడా లేదు, తరగతి గదులకు కిటికీలు లేవు, పాఠశాల వెనుక వైపు చెరువు ప్రాంతం తరగతి విషపు పురుగులు వచ్చే అవకాశం ఉన్నాయని విద్యార్థులు భయందోళనకి గురవుతున్నారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలోని చెట్లపై కోతుల బెడద ఉండడంతో పిల్లలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. తరగతి గదుల్లో ట్యూబ్ లైట్స్,ఫ్యాన్లు ఉన్నప్పటికీ అవి ఖరాబైన మరమ్మత్తులు చేయించడం లేదు విద్యార్థుల తరగతి గధులను స్టోర్ రూముగా మార్చేశారు పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో పురుగులు,రాళ్లు రావడంతో విద్యార్థులు నాన అవస్థలు పడుతున్నారు ఇంటి నుండి టిఫిన్ బాక్సులు తెచ్చుకుంటున్నారు పాఠశాల సిబ్బందినీ అడిగితే పిల్లలను ఉపాధ్యాయులు బెదిరిస్తున్నారు.గతంలో కూడా ఉన్నత విద్యాశాఖ అధికారులకి విద్యార్థి సంఘాలుగా అనేక కార్యక్రమాలు,వినతిపత్రలు ఇచ్చినప్పటికి పాఠశాల విద్యార్థులకు ఎలాంటి న్యాయం జరుగలేదు. ఉన్నత విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి పాఠశాలలోని సమస్యలను పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాము. పేర్కొన్నారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నస్పూర్ మండల ఉపాధ్యక్షులు అరవింద్ రెడ్డి, నాయకులు తిరుపతి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా...డాక్టర్ సతీష్



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బూసారపు చిరంజీవి ఆటో నడుపుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు అనారోగ్యం కారణంగా ఇటీవల మృతిచెందాడు.మృతుడికి భార్య ఇద్దరు ఆడపిల్లలు శరణ్య 8 అరణ్య 5 వీరి కుటుంబానికి 50కేజీ ల బియ్యాన్ని ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానం ధర్మకర్త డాక్టర్ సతీష్ కుటుంబ సభ్యులకు అందజేశారు.భవిష్యత్తులో కుటుంబానికి తనకు తోచిన సాయం చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టీ చింతం మొగిలి, బోగె సదానందం,కోటగిరి స్వామి,నాగపురి పైడి, శ్రీపతిమహేశ్,మార్క రమేష్,పోతుగంటి.వెంకటేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

తల్లిపాల వారోత్సవాలలో భాగంగా పంతంగి ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలో గుండ్లబావి,రెడ్డి బావి అంగన్వాడి కేంద్రాలలో తల్లులకు ముర్రుపాల విశిష్టతను గురించి అవగాహన కల్పించడం జరిగినది ముర్రుపాల వల్లన బిడ్డలకు కలిగే లాభాలను వివరించడం జరిగినది బిడ్డ పుట్టిన వెంటనే మర్రిపాలు ఒక గంటలోపు పట్టించవలెను అని చెప్పడం జరిగినది.మురుపాలలో విటమిన్ ఏసి డి ఈ కే ప్రొటీన్స్ మినరల్స్ కొవ్వులు మరియు చక్కెర పదార్థాలు బిడ్డలకు పుష్కలంగా ఉంటాయి. బిడ్డకు మొదటి వ్యాధి నిరోధక టీకాశక్తిగా ముర్రిపాల ద్వారా అందించగలం దానిలో తల్లికి కలిగే లాభాలు ప్రసవించిన వెంటనే బిడ్డ మురిపాలు పట్టించడం వలన ప్రసవ అనంతరము రక్తస్రావం అరికట్టవచ్చును బిడ్డ బిడ్డకు మధ్య ఎడం ఉండేలా సహాయపడుతుంది ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వి గంగాధర్ ఎంపీహెచ్ఏ ఇందిరా గ్రామ కార్యదర్శి ధనలక్ష్మి అంగన్వాడి టీచర్లు విజయరాణి, పారిజాత ఆశలు సంధ్య ఆయలుకవిత తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేయాలి

హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి : కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొడిరెక్క రాధిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి షేక్ షాకీర్ నల్లగొండ జిల్లా



నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలో ఉన్న హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి అని మరియు కస్తూరిబా గాంధీ హాస్టల్ కు సొంత భవనం నిర్మించాలి అని, భవనాలు లేక హాస్టల్లో చదువుకునే పిల్లలకు సరైన సౌకర్యాలు లేక అనేకమైనటువంటి ఇబ్బందులు పడుతున్నారని, వేములపల్లి మండలంలో ప్రభుత్వ భూములు ఉన్న విద్యార్థులకు హాస్టల్లు నిర్మించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొడిరెక్క రాధిక అన్నారు. కెవిపిఎస్ అధ్యయన యాత్రలో భాగంగా మండల పరిదిలోని హాస్టల్లు పరిశీలించి వారి సమస్యలను తెలుసుకొని అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ, మరియు గిరిజన ప్రాంతాల నుండి చదువుకోడానికి వస్తే హాస్టల్లో వసతులు సరిగా, బాత్రుములు సరిపోక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె అన్నారు. అన్నంలో పురుగులు నీళ్ల చారు పోస్తున్నారు అని విద్యార్థుల ఇలా అరకొర సౌకర్యాలతో చదువు ఎలా సాధించాలి అని ఆమె అన్నారు... ఆడపిల్లలకు సరైన సదుపాయాలు లేకుండా గత ప్రభుత్వాలు చేసిన తప్పు ఈ ప్రభుత్వం చేస్తుంది అని, తల్లిదండ్రులను వదిలి ఊరును వదిలి ఉన్నత చదువుల కోసం చదువోకవడానికి వస్తే ఇక్కడ ఉండడానికి సరైన వసతులు లేక విద్యార్థులు అస్తవ్యవస్థలు పడుతున్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి జడ్పిహెచ్ఎస్ బిల్డింగ్ నుండి సొంత భవనాలు నిర్మించాలని విద్యార్థి భవనం నిర్మించి సరైన ఆహారం మరియు వసతులు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికీ నోటు పుస్తకాలు, దుస్తులు రాక హాస్టల్కు గవర్నమెంట్ నుంచి హాస్టల్ కి వచ్చే మెటీరియల్ రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు.

# సీపీఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన ఉండాలి



వలిగొండ ఆగస్టు 2 ప్రజా గొంతుక ప్రతినిధి

సీపీఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ డైరెక్టర్ ఎస్.కె హమీద్ పాష తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిల్లో సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలు కాపాడేందుకు అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమంత్ కుమార్,కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్,మెడికల్ ఆఫీసర్ స్వర్ణలత,ఏఎన్ఎం శ్రీలక్ష్మి, లెక్షరర్లు స్వప్న,విజయ్,మురళీ,సురేష్,సైదాస్,గోపి,మృదుల,బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు

## 451 మంది అభ్యర్థులు డీఎస్సీ పరీక్షకు హాజరు...

డి.ఈ.ఓ -డి.మాధవి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లాలో ఈ రోజు డిఎస్సీ పరీక్షకు 451 మంది అభ్యర్థులు హాజరయ్యారని జిల్లా విద్యా శాఖ అధికారి డి. మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జరిగిన ఉపాధ్యాయ నియామకాల డీఎస్సీ పరీక్షకు మొత్తం 550 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, 451 మంది అభ్యర్థులు హాజరయ్యారని, మంథని జేఎన్టీయూలో 200 మంది అభ్యర్థులకు 163 మంది అభ్యర్థులు, పెద్దపల్లిలోని మదర్ థెరీసా ఇంజనీరింగ్ కళాశాలలో 170 మంది అభ్యర్థులకు 141 మంది అభ్యర్థులు, ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో 180 మంది అభ్యర్థులకు 147 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యా శాఖ పరంగా ఒక అబ్జర్వర్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, శుక్రవారం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డి.ఈ.ఓ. ఆ ప్రకటనలో తెలిపారు.

# దోమలు వల్ల వచ్చే జ్వరాలు ఇతర వ్యాధుల గురించి అవగాహన...



మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

ఫ్రై డే డ్రై కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని 13వ వార్డులో కమిషనర్ ఆకుల వెంకటేష్ పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా కమిషనర్ ఇనుప డబ్బులో ఉన్న నీటిని తొలిగించి వారికి దోమలు వల్ల వచ్చే జ్వరాలు ఇతర వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,, గత కొద్దిరోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా నీరు నిలువ ఉన్నచోట లార్వ ఏర్పడి దోమలు తయారు అవుతాయని ఆదోమలు కుట్టినట్లయితే మలేరియా,డెంగ్యూ ఇతరత్రా విష జ్వరాలు భారినపడతామని ఇంట్లోని డబ్బాలు,టైర్లల్లో,చెట్ల కుండిల్లలో వర్షపు నీరు నిల్వలేకుండ చూడాలని మా కౌన్సిల్ సభ్యుల సహకారంతో ప్రతి రోజు మరియు ప్రతి శుక్రవారం రోజున మున్సిపల్ వార్డు ఆఫీసర్లు మరియు మెప్మా ఆర్పీలు ఆశ వర్కర్ల తో డ్రై డే ఫ్రై డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు అలాగే 13వ వార్డులోని అంగన్వాడి కేంద్రాన్ని పరిసర ప్రాంతాలను కమిషనర్ పరిశీలించడం జరిగింది జరిగింది ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న కౌన్సిల్ సభ్యులకు అలాగే ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా మిత్రులకు సిటికేబుల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ పాగల సోనీ శ్రీకాంత్,14వ వార్డు కౌన్సిలర్ షాహిదా సాబీర్ ఖాన్,వార్డ్ ఆఫీసర్ అజయ్,మెప్మా ఆర్పీ భాగ్యలక్ష్మీ, అంగన్ వాడి టీచర్ శారద,మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాతా శిశు ఆరోగ్య కేంద్రం లో తల్లి పాలవారోత్సవాలు...



ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :

శుక్ర వారం పెద్దపల్లి జిల్లా లోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం లో ఐ.సి .డి .ఎస్ వారి అద్వార్యం లో తల్లి పాలవారోత్సవవాలు,తల్లి పాల గొప్పతనం తెలిపే ఆవగాహన సదస్సు యేర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో బాగంగా అంగన్ వాడి సూపర్ వైసర్ ఉమా,పోషణ అభియన్ కో ఆర్డినేటర్ అనిల్ మాట్లాడుతూ,,తల్లి పాల వారోత్సవాల సందర్భం గ తల్లి పాల ప్రయోజనాలు గురించి మాట్లాడారు అనంతరండిప్యూటీ డి. ఎం .ఎచ్ .ఓ: అన్న ప్రసన మాట్లాడుతూ, తల్లి పాలు తమ బిడ్డలకి శ్రీ రామ రక్ష అని, ప్రసవించిన అర గంట లోపు ముర్రు పాలు పట్టించాలని, అవి లేత పసుపు రంగులో ఉంటాయని అవి పిల్లల రోగ నిరోదక శక్తిని పెంచుతుంది అని తెలిపారు,ఆరు నెలల వరకు తల్లి పాలే పట్టించాలని,ఆరు నెలల తరువత తల్లి పాలతో పాటు,అదనపు ఆహారం పెట్టాలని,తల్లి పాలు పట్టించే,విదానాన్ని కూడ చూపించి చెప్పారు,డబ్బా పాలు ఆరోగ్యానికీ హాని కారమని,ఆరు నెలల వరకు నీరు,తేనే వంటి ఏ పానీయం పెట్టకుడదని వివరించారు,అలగే గర్బవతులు,మంచి పోషకాహారం తీసుకోవాలని, పప్పు ధాన్యలు,మాంస క్రుతులు ఎక్కువగా తీసుకోవాలని, అంగన్వాడి కేంద్రాలలో గర్బవతులకు న్యూట్రిషన్ ఇస్తారని, అందరు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవలని కోరారు ఈ కార్యకారమం లో డిప్యూటీ ఏ డి పి హెచ్ ఓ అన్న ప్రసన పెద్దపల్లి సి. డి. పీ. ఓ కవిత సి ఎచ్ ఓ దయామని , ఎస్ ఓ సాలమ్మ, అంగన్వాడి సూపర్వైసర్లు ఉమా, ప్రేమలత,పోషణ అబీయన్, కోఆర్డినేటర్: అనిల్, డి ఎచ్ ఇ డబ్ల్యు: కోఆర్డినేటర్ : అరుణ, సఖి కోఆర్డినేటర్: స్వప్నా అంగన్వాడి టీచర్స్ , గర్బవతులు, బాలింతలు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

# బీసీలను అవమానించిన కేంద్రమంత్రి క్షమాపణ చెప్పాలి!

కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ వ్యాఖ్యలపై మంచిర్యాలలో బీసీ సంఘాల నిరసన ప్రదర్శన.



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా శుక్రవారం పార్లమెంటు వేదికగా దేశవ్యాప్తంగా ఉన్న బీసీ సమాజాన్ని కించపరుస్తూ మాట్లాడిన కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ బీసీలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని వివిధ బీసీ సంఘాల నాయకులు డిమాండు చేశారు. మంచిర్యాలలో నిరసన చేపట్టిన వారు కేంద్ర మంత్రి కి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. మొన్న పార్లమెంటు చర్చలలో.. “కేంద్ర ప్రభుత్వం ఇకనైనా కులగణన చేపట్టాలి!”అని డిమాండ్ చేస్తున్న ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అవహేళన చేస్తూ మాట్లాడిన కేంద్రమంత్రి.. “తమ కులం ఏమిటో తెలియని వాళ్లు కుల గణన కావాలని అడుగుతున్నారు” అని వ్యాఖ్యానించడం సిగ్గుచేటని వారు పేర్కొన్నారు. కుల గణన అనేది ఈ దేశపు మెజార్టీ వర్గమైన బీసీల న్యాయమైన డిమాండు అని వారు పేర్కొన్నారు. కులగణన చేపట్టాలని అడుగుతున్న వారిని తూలనాడుతూ మాట్లాడడం తగదని తెలిపారు. ఠాకూర్ అగ్రకుల దురహంకారాన్ని బీసీ బిడ్డలు అంగీకరించరని హెచ్చరించారు. మెజార్టీ వర్గాల న్యాయమైన ఆకాంక్షలు తీర్చడం ఎలాగో చర్చించి సలహాలు తీసుకోవాలి తప్ప అడిగిన వారిని నిందించడం సమంజసం కాదని పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేసే మంచి పనులు చేయడం చేతకాక.. చట్టసభల్లో ప్రస్తావిస్తున్న వారిని నిందించడం తగదని వారు తెలిపారు. బీసీల న్యాయమైన ఆకాంక్షలను సభ దృష్టికి తీసుకొస్తున్న వారిని గౌరవించండం కేంద్ర మంత్రి నేర్చుకోవాలని హితవు పలికారు. బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడానికి సత్వరం చర్యలు తీసుకుంటూ కులగణన చేపట్టి మెజార్టీ వర్గాల న్యాయమైన ఆకాంక్షలు నెరవేర్చాలని వారు డిమాండు చేసారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక కన్వీనర్ వద్దేపల్లి మనోహర్, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ సీనియర్ నాయకులు కనుకుంట్ల మల్లయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నీలకంఠేశ్వర్ గౌడ్, గాండ్ల తిలకేశ్వర సంఘం జిల్లా అధ్యక్షులు బుద్ధి చంద్రమౌళి, పద్మశాలి సంఘం నాయకులు చలమల్ల అంజయ్య, బీసీ ఐక్య వేదిక నస్పూర్ మండల అధ్యక్షులు సోమన్న, ఓబీసీ జిల్లా అధ్యక్షులు వద్దే రాజమౌళి, మొగిళి తిరుపతి, డాక్టర్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి అరెస్టు చేయడం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :




సర్పంచుల బిల్లులు ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్న అనేకమంది సర్పంచులు ఆత్మ హత్య కూడా చేసుకున్నారు అయినా కూడా తమకు రావలసిన బిల్లులు చెల్లించడం లేదని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయం వద్ద గాంధీయ మార్గంలో నిరసన తెలుపడానికి వెళ్ళే వారిని ఇలా అర్ధరాత్రి అరెస్టు చేయడం సిగ్గు చేటు ఇప్పటి కయినా మా బిల్లులు విడుదల చేయాలి అని డైమండ్ చేస్తున్నాం అని హరిపురం తాజా మాజీ

# కాకతీయ కాలనీ అంగన్వాడి సెంటర్ వన్ లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించిన ఏఎన్ఎం మరియు అంగన్వాడీలు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా :

మంచిర్యాల జిల్లా మందమరి మండలం రామకృష్ణాపూర్ కాకతీయ కాలనీ అంగన్వాడి సెంటర్ వన్ లో తల్లిపాల వారోత్సవాలు ఏఎన్ఎం మంగ మరియు అంగన్వాడీ టీచర్ విక్టోరియా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది వారు మాట్లాడుతూ తల్లి డెలివరీ అయినా గంట నుంచే శిశువుకి రెండు సంవత్సరాల దాకా తల్లిపాలు కంపల్సరిగా పట్టాలని తల్లిపాలలో వివిధ పోషకాలు ఉంటాయి కాబట్టి శిశువులకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా తల్లిపాలు ఎంతో ఉపయోగపడతాయని మరియు పిల్లల ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో ముఖ్యమని తల్లిపాల ప్రాముఖ్యతను చాటడానికి ఈరోజు తల్లిపాల వారోత్సవాలు చేపట్టడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మంగ కాకతీయ కాలనీ అంగన్వాడి సెంటర్ వన్ టీచర్ విక్టోరియా గర్భిణీ స్త్రీలు స్కూల్ పిల్లలు పాల్గొన్నారు

# పంచాయతీ కార్యదర్శి రాజు కి ఘనంగా వీడ్కోలు సన్మానం

**ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 02/08**



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామంలో 11 సంవత్సరాలుగా పంచాయతీ కార్యదర్శి గా పనిచేసి బదిలీపై వెళ్లిన రాయికంటి రాజుకు మాజీ సర్పంచ్ ఆకుతోట రాజేష్ మాజీ వార్డ్ మెంబర్లు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సన్మానం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఆకుతోట రాజేష్ మాట్లాడుతూ రాయికంటి రాజు గ్రామానికి చేసిన సేవలు మరువలేనివని తన హయాంలో ఉత్తమ గ్రామపంచాయతీ ఉత్తమ కార్యదర్శి ఉత్తమ సర్పంచ్ అవార్డులను తీసుకోవడం జరిగింది అని గుర్తు చేసుకున్నారు కార్యదర్శి రాజు మాట్లాడుతూ 11 సంవత్సరాలు ఈ గ్రామంలో అందరి సహకారంతోనే మంచి పనులు చేసుకున్నామని అవార్డులు వచ్చాయని ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ సన్మానం చేసిన మాజీ సర్పంచ్ కు వార్డ్ మెంబర్లకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాయపురపు రాధిక,మాజీ డైరెక్టర్ బొమ్మెన రమేష్,మాజీ కోఆప్షన్ సభ్యులు పల్లె మొగిలి,రేవూరి వెంకట్రాంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పల్లె లక్ష్మయ్య,మాజీ వార్డు మెంబర్లు గాజర్ల రమాదేవి, వద్దేపల్లి రాజేందర్, నోముల వనమ్మ రవి, ఏకెల్లి రాజయ్య, గాజర్ల శ్రీనివాస్, పల్లె కుమారస్వామి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ లు బలవంతుల మల్లికార్జున్, పరికరాల తిరుపతి గ్రామ పెద్దలు గొంది ముంజాల ప్రదీప్, మహమ్మద్ హారిఫ్, గాజర్ల సందీప్, జన్ను వినోద్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సోయం వీరస్వామి పోరాట స్ఫూర్తితో భవిష్యత్ ఉద్యమాలు చేపట్టాలి

వీరస్వామి రెండవ వర్ధంతి సభలో సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు




ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి సోయం వీరస్వామి పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు ఉద్యమాలు చేపట్టాలని సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం సోయం వీరస్వామి రెండవ వర్ధంతి సభ స్వగ్రామమైన భీమవరం గ్రామంలో గల ఆయన స్తూపం వద్ద నిర్వహించారు. సిపిఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో ముందుగా పార్టీ నాయకులు వీరస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మచ్చా వెంకటేశ్వర్లు తో పాటు, సిపిఐ (ఎం) సీనియర్ నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్ మాట్లాడారు. వీరస్వామి సిపిఐ (ఎం) పార్టీలో క్రియాశీలకంగా పని చేయడంతో పాటు మండల కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్న సమయంలో అనారోగ్యంతో మృతి చెందడం జరిగిందన్నారు. మారాయి గూడెం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా ఈ ప్రాంత ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై పనిచేసేవాడు అన్నారు. పోడు భూములకు పట్టాలు, తాగు, సాగునీరు, విద్య, వైద్యం, మారుమూల గిరిజన గ్రామాలకు రహదారుల ఏర్పాటు కోసం ఈ ప్రాంత ప్రజలను ఐక్యం చేస్తూ ముందుండి పోరాటాలు నడిపించడం జరిగిందన్నారు. సోయం వీరస్వామి పోరాట స్ఫూర్తితో సిపిఐ(ఎం) పార్టీకి గత వైభవం తీసుకురావాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బొల్లి సూర్యచంద్రరావు, మాజీ వైస్ ఎంపీపీ సోయం నాగమణి, సోయం జోగారావు, వీరస్వామి, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే దాతలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల్ తంగడిపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశం లో పాఠశాల విద్యార్థుల ఉపాధ్యాయుల అవసరాల నిమిత్తం సుమారు 50 వేల రూపాయల విలువైన కుట్టు మిషన్లు మరియు ఫర్నిచర్ ఇదే పాఠశాల యందు పనిచేయుచున్న ఉపాధ్యాయులు శ్రీ మోటె సత్తయ్య (తెలుగు,) పులిమామిడి రమాదేవి (ఇంగ్లీష్ )పాఠశాలకు అందజేశారు. ఇట్టి కార్యక్రమానికి డి భార్గవి జిహెచ్ఎం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు స్థానిక కౌన్సిలర్ ఉబ్బు వరమ్మ వెంకటయ్య ఆలే నాగరాజు ఏఏపిసి చైర్మన్ ఊదరి పద్మ పూర్వ గ్రంథాలయ చైర్మన్ వీసం చంద్రారెడ్డి హాజరైనారు . ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల అవసరాలను గుర్తించి ఎవరినో అడగకుండా ఉపాధ్యాయులే దాతలు అయినారు ఉపాధ్యాయులు అందించిన కుట్టు మిషన్ల ద్వారా విద్యార్థుల కుట్టు శిక్షణ పొందాలని కోరారు. పాఠశాలకు బాయ్స్ టాయిలెట్స్ ,స్టాఫ్ టాయిలెట్స్ కొంత భాగం కూలిన ప్రహరీ గోడ నిర్మాణాలకు గాను తమ నిధుల నుండి ఐదు లక్షల రూపాయలను మంజూరు చేస్తానని చైర్మన్ ప్రకటించారు. దాతృత్వం చాటిన ఉపాధ్యాయులైన మోటే సత్తయ్య పి రమాదేవి లను అతిథులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో డి వెంకటేశ్వరరావు కే నరసింహ కే రమాదేవి ఏ వెంకటేశం కే సరళ లింగయ్య యాదయ్య ప్రతిమ కిరణ్ మహేశ్వరి నీరజ యశోద శ్రీను వాస్ మంగ నిర్మల శ్రీను తదితరులు పాల్గొన్నారు

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి అందుగుల బీటీ రోడ్ కొసం వినతి



మాడుగుల మండల పరిధిలోని అందుగుల గ్రామంలో కంఠంలో గుంతల మయం అయిన కారణంగా మరమతులకు నిధులు విడుదల చేయవలసిందిగా కోరడం జరిగింది అలాగే అందుగుల వాగు పై వంతన నిర్మాణానికి ప్రపోజల్ పెట్టిన ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలుపుతూ త్వరగా నిధులు విడుదల చెపియలని కోరడం జరిగింది మాడ్గుల మండల నాయకులు %వఞ% ఎంపీటీసీ కిషన్ రెడ్డి గారు సూదిని శ్రీనివాస్ రెడ్డి గారు సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి గారు డీసీసీ వైస్ ప్రసిడెంట్ వెంకటేశ్వర్లు గౌడ్ గారు ఎక్స్ ఎంపీటీసీ పాండు గౌడ్ గారు %జూఖఎం% డైరెక్టర్ జగన్ గౌడ్ ఓమ్ ప్రకాష్ రెడ్డి లక్య నాయక్ సత్తయ్య గౌడ్ అశోక్ శేఖర్ గౌడ్ యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

ఎం గిరి సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) నేత.....

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా నిన్న సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును రాష్ట్రాలు అమలు చేయాలని కోరుతున్నాం,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, భారతదేశ అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిలు తో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పులో ఒకరు తమ డీసెంట్ ని తెలిపారు,మెజార్టీ ఆరుగురు జడ్జిలు వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చారు. రాజ్యాంగం ప్రకారంగా రాష్ట్ర ప్రభుత్వాలు ఏ బి సి డి లు వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు చెప్పారు గత 60 సంవత్సరాల నుండి రిజర్వేషన్ అమలులో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందని లెక్కల ద్వారా నిరూపణ జరిగింది ముఖ్యంగా గత 30 సంవత్సరాల నుండి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ అనేక ప్రజా పోరాటాలు ఆందోళనలు చేసింది 2000 సంవత్సరం నుంచి 2004 వరకు ఏబిసిడిలు ఉమ్మడి రాష్ట్రంలో అమలయినాయి, ఆ టైంలో మాదిగలకు మాదిగ ఉపకులాలకు రావలసిన వాటా వచ్చింది తర్వాత రాష్ట్రాలకు అధికారం లేదని చెప్పి సుప్రీంకోర్టు కొట్టివేసింది 20 సంవత్సరాల తర్వాత మరల సుప్రీంకోర్టు తాజా తీర్పులో రాష్ట్రాలు అమలు చేసుకోవచ్చని తీర్పునిచ్చింది ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో జాబ్ క్యాలెండర్ విడుదల చేశారు కనుక తక్షణమే జీవో జారీ చేసి,మరల ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాం.ఎస్సీ లో ఉన్న అసమానతలు పోగొట్టడానికి ఏబిసిడి వర్గీకరణ భారత పార్లమెంటు ద్వారా రాజ్యాంగ చట్ట సవరణ చేసి ఉంటే మరో రకంగా సమస్యకు తావు లేకుండాఉండేది. అయినప్పటికీ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాము, వర్గీకరణ న్యాయబద్ధ ఉద్యమానికి దేశవ్యాప్తంగా అన్నిరాజకీయ పార్టీలు ప్రజాసంఘాల మేధావులు అన్ని వర్గాల ప్రజలు ఈ న్యాయమైన డిమాండ్ కు మద్దతుగా నిలిచారు.

# పలు కుటుంబాలను ఓదార్చిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు





మధిర మండల కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంపా వెంకటేశ్వర్ రెడ్డి తల్లి దుంపా నాగమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించినారు. మండల పర్యటనలో భాగంగా సిరిపురం గ్రామంలోని వారి ఇంటి వద్ద నాగమ్మ చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మధిర పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది శీలం చెన్నారెడ్డి అత్తగారైన తల్లపురెడ్డి కామేశ్వరమ్మ చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా చింతకాని మండలం అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు దెందుకూరు సొసైటీ అధ్యక్షులు కోట వెంకటకృష్ణ, కౌన్సిలర్లు మల్లాది వాసు కోనా ధని కుమార్ శీలం విద్యాలత ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు నిడమానూరు వంశీకృష్ణ కూరపాటి కిషోర్ పారుపల్లి విజయకుమార్ రంగా శ్రీను, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి ఈది అనిల్ కుమార్ నెహ్రూ శీలం వెంకటరెడ్డి ఆదిమూలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాల వారోత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/ఆగస్టు 02:-





చిన్నంబావి మండలం గడ్డ బస్వాపురం, అంగన్వాడి కేంద్రంలో టీచర్ వేణమ్మ, ఆధ్వర్యం లో తల్లి పాల వారోత్సవాల ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పంచాయితీ కార్యదర్శి గీ రెడ్డి రమేష్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కరుణాకర్,లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పట్టించాలని, ముర్రు పాల లో చాలా పోషక విలువలు ఉంటాయని, అవి పిల్లలకు పటించడం వల్ల పుట్టిన బిడ్డ హెల్దీగా ఉంటారని అన్నారు. తల్లి పాలు బిడ్డ కు శ్రేష్టమైనవి, పాలు తాగడం వల్ల పిల్లలు బలం గా వుంటారని అన్నారు. పుట్టిన గంట లోపు తల్లి బిడ్డకు పాలు పట్టియాలని అన్నారు. పాలు పట్టడం వల్ల తల్లి కి క్యాన్సర్ రాదు అని చెప్పారు. బిడ్డ తల్లి పాలు మాత్రమే ఆరు నెలల వరకు తాగాలి ఎలాంటి ద్రవ పదార్థాలు ఇవ్వకూడదు ఆరు నెలలు దాటిన తర్వాత అల్పాహారం ఇస్తూ తల్లి పాలు కూడా పట్టాలి మూడు సంవత్సరాల వరకు అని అన్నారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్ వేనమ్మ, ఆయా పుష్పవతి, టి.ఏ. లక్ష్మణ్,బాలింతలు,గర్భిణులు,తదితరులు, పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టులో తీర్పు ఇచ్చినందుకు ములుగు పట్టణంలో ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు.



ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు ఆగస్టు 2: ములుగు పట్టణంలో ఎస్సీ రిజర్వేషన్ల ఏబిసిడి వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పుపై ములుగు జిల్లా ఎమ్మార్పీఎస్ , నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ములుగు పట్టణంలో బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఇట్టి కార్య క్రమంలో ములుగు జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ రవీందర్, ఏ రఘు, బి సదయ్య, డి రాజు, బి రమేష్, కే అనిల్ కుమార్, ఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న మాడ్గుల మండల పంచాయతీ కార్యదర్శులకు సన్మానం



కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు

మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలలో గత పది సంవత్సరాల నుండి విధులు నిర్వహించిన సూపరిండెంట్ తో పాటు14 మంది పంచాయతీ కార్యదర్శులు బదిలీపై వెళు న్న సందర్భంగా శుక్రవారం మండల పరిషత్ సమావేశ హాలులో అధికారులు కార్యదర్శులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నర్సి రెడ్డి,మండల అభివృద్ధి అధికారి పద్మావతి, ఎంపీఓ వేజన్న, పంచాయతీ కార్యదర్శి మహేష్, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు



, ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/ఆగస్టు 02:-

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ రావు, శుక్రవారం నాడు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, నీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ రావు, కలెక్టర్ ఆదర్శ్ సురభి,తో మాట్లాడుతూ వెల్టూరు గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలకు పూర్వ వైభవం కల్పించినందుకు, పాఠశాల అభివృద్ధికి తోడ్పడినందుకు,కృతజ్ఞతలు తెలుపుతూ జ్ఞాపిక గా వెల్టూర్ పాఠశాల మెమోంటను కలెక్టర్ ఆదర్శ్ సురభి, కి అందజేశారు. ఈ కార్యక్రమం లో కళ్యాణ్ రావు, తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, వెల్టూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మేందర్, అరుణ్, గంగాధర్, నవీన్ నాయుడు, ప్రతాప్, మహేష్ , రాజశేఖర్, తదితరులు, పాల్గొన్నారు.

## 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటానికి సుప్రీంకోర్టు తీర్పుతో ఫలితాన్ని ఇచ్చింది.

మంద అశోక్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు......
ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



మన్య శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలిపించిన ఎస్సీల రిజర్వేషన్లను వర్గీకరించి మాదిగ మరియు మాదిగ ఉపకులాలకు సమన్యాయం చేయాలని అలుపెరగని పోరాటం చేస్తూ ఉన్నారు.ఆగస్టు -1- 2024 దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిలతో ఏర్పడిన ధర్మాసనం 6:1 తీర్పుతో వర్గీకరణ చేయవచ్చు అని సమర్థించింది.స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఎస్సీలకు కల్పించిన రిజర్వేషన్ కేవలం ఒక వర్గం మాత్రమే విద్య వైద్య మరియు ఉద్యోగ రంగాలలో ఎక్కువ అవకాశాలు పొందుతున్నారు మిగతా కులాలు అవకాశాలు పొందుటలో వెనకబడి ఉన్నాయి వాళ్లకు కూడా న్యాయం జరగాలి అంటే వర్గీకరణ అవసరం కాబట్టి ఆయా రాష్ట్రాలు జనాభా ప్రాతిపదికన వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పులో పొందుపరిచారు.ఈ వర్గీకరణ సాధన కోసం మాన్య మంద కృష్ణ మాదిగ వెంట ఆయన ఆధ్వర్యంలో పనిచేయటం మరియు వర్గీకరణ సాధించే క్రమంలో తీర్పు వెలబడే సమయానికి జిల్లా స్థాయి నాయకుడిగా ఉండటం నా యొక్క అదృష్టంఅని మంద అశోక్ మాదిగ అన్నారు.

## డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డిజెఎఫ్) నూతన కార్యాలయం ఓపెనింగ్



ప్రజగొంతుక /న్యూస్/పెద్దపల్లి

డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డిజెఎఫ్) పెద్దపల్లి జిల్లా లో జాతీయ నాయకులు మనసాని కృష్ణ రెడ్డి,జాతీయ కార్యదర్శి సబితం లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు మోటాపాలకుల వెంకట్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నూతన డిజేఎఫ్ కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. అనంతరం అంబేద్కర్ చౌరస్త నుండి కలెక్టర్ వరకు జరిగిన పాదయాత్రలో అధిక సంఖ్య లో జర్నలిస్ట్ లు పాల్గొని పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 20మందికి పైగా జర్నలిస్ట్ లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కి జర్నలిస్టల అక్రిడేషన్ సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇండ్లు లేదా ఇండ్ల స్థలం కోసం, జర్నలిస్ట్ ల మీద అక్రమ కేసులు ఎత్తివేయాలని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కళ్లేపల్లి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కన్నూరి రాజు, ఉపాధ్యక్షురాలు వోడ్నాల లత, ప్రధానకార్యదర్శి బోయిని ప్రసాద్, కోశాధికారి పెయ్యాల రమేష్, జాయింట్ సెక్రటరీ వోడ్నాల తిరుపతి, మొటం రవి, అవినాష్ ఇతర జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కి నిధుల మంజూరు చేయాలని ఎమ్మెల్యే వినతి

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



హుజురాబాద్ నియోజకవర్గం లోని కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్, బస్టాండ్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం రూ . 2 కోట్ల రూపాయల నిధులు వెంటనే మంజూరి చేయాల్సిందిగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శుక్రవారం మంత్రి ఛాంబర్ లో కలిసి వినతి పత్రం అందజేశారు. తరచూ మంత్రి పొన్నం ప్రభాకర్ పై విమర్శలు గుప్పించే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మంత్రి చాంబర్ కు వెళ్లి స్వయంగా కలిసి ముచ్చటించి నియోజకవర్గం అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరు కోసం వెతిపత్రం ఇవ్వడంతో హుజురాబాద్ ప్రాంతంలో చర్చనీయంగా మారింది.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ

ప్రజా గొంతుక/ కేసముద్రం/ ఆగస్టు/ 2




మామిడి అశోక్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫాస్ట్ గవర్నర్ ఎన్.వెంకటేశ్వరరావు పుట్టిన రోజు సందర్భంగా కేసముద్రం పీహెచ్సీలో శుక్రవారం రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ జడ్సీ యర్నం శ్రీరాములు, పాస్ట్ ప్రెసిడెంట్ బెజ్జం ప్రేమ్ కుమార్, సభ్యులు చింత కర్ణాకర్, ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మడిపెద్ది వెంకటేష్, ప్రభాకర్, క్లబ్ కోశాధికారి లక్కాకుల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పీహెచ్సీ డాక్టర్ నంబికిషోర్, సిహెచ్ఓ విజయ మేరీ, డాక్టర్ సాజీద్, శ్యామల తదితరులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ నంబికిషోర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు ఎనలేనివని ఇలాంటి వేడుకలు ప్రభుత్వాసుపత్రిలో జరపడం చాలా ఆనందదాయకమని అన్నారు.

## బెల్లంపల్లి మున్సిపల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గడ్డం వినోద్




ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా శుక్రవారం బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ , బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా శ్రీధర్ పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూబెల్లంపల్లి పట్టణంలోని నూతనంగా నిర్మించిన కూరగాయల సముదాయ భవనాన్ని 25 సంవత్సరాల సీనియర్ వ్యాపారస్తులకు 54 రూములు లక్కీ డ్రా ద్వారా 54 రూములు 27 షెటర్లు మొత్తం వ్యాపారస్తులకు కేటాయించడం జరుగుతుందని పట్టణంలోని వ్యాపారస్తులు అందరు సహకరించాలని అదేవిధంగా వ్యాపారస్తులు కేటాయించిన రూములలో వ్యాపారస్తులే ఉండాలని పేర్కొన్నారు బెల్లంపల్లి అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి నీ పూర్వ వైభవం వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు



## మానవత్వం చాటుకున్న టౌన్ ఎస్ఐ సంధ్య




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మతిస్థిమితం లేని మహిళ పట్టాలు దగ్గర తారసలాడుతుండగా గమనించిన టౌన్ ఎస్ఐవెంటనే స్పందించి ఆ మహిళను వారి కుమారుడికి అప్పగించిన టౌన్ ఎస్ఎస్ సంధ్య.మధిర టౌన్ ఎస్ఐ సంధ్య పెట్రోలింగ్లో భాగంగా మధిర రైల్వే స్టేషన్ రైలు పట్టాలు దగ్గర 80 సంవత్సరాల మహిళ మతిస్థిమితం లేక రైలు పట్టాలు దగ్గర తారసులాడుచుండగా గమనించి ఆర్కే ఫౌండేషన్ రామకృష్ణకు ఫోన్ చేసి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చినారు తదుపరి ఆమె దగ్గర వివరాలు సేకరించి బోనకల్లు మండలం రావినూతల గ్రామం తాళ్లూరి తిరుపతమ్మ భర్త లేటు లచ్చయ్య వయసు 80 సంవత్సరాలు పూర్తి వివరాలు సేకరించి వారి కుమారుడైన తాళ్లూరి రామారావు ను పిలిపించి వారికి వారి అమ్మ ని అప్పగించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్కే ఫౌండేషన్ రామకృష్ణ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను అందించడమేలక్ష్యం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట



వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను సేవలను అందించడమే లక్ష్యమని టూల్స్ అండ్ కీట్స్ దుకాణాన నిర్వాహకులు బి, రాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని రైతు బజార్ చౌరస్తా ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన టూల్స్ అండ్ కిట్స్ ప్రారంభించి మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వివిధ రకాల చేతి పనిముట్లు ఎలక్ట్రికల్ పనిముట్లు కార్పెంటర్స్ మార్బుల్స్ ఐరన్ కటింగ్ వివిధ రకాల కార్మికులకు నాణ్యమైన వస్తువులను కటింగ్ మిషన్లను హెూల్ సేల్ ధరలకే మా షాప్ లో అందిస్తున్నామని తెలిపారు. వివిధ రకాల కార్మికులు టూల్ కిడ్స్ పాణాలు వివిధ మిషన్స్ హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లలేని వారు మన సూర్యపేట లోనే కొనుగోలు చేసి ఉపయోగించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వారి బంధుమిత్రులు ఈషా మనీష్ దినాసింగ్ రాజేందర్ జితేష్ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.

దూదేకుల ను బీసీ బీ నుండి బీసీఈ లో చేర్చాలి.
మైనారిటీ కార్పొరేషన్ ద్వారా దూదేకులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి.
ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకూస్ డిమాండ్.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



30 సంవత్సరాల కళ నెరవేరిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ శుభాకాంక్షలు తెలుపుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం, గుర్తింపు కోసం దూదేకుల కులస్తుల డిమాండ్ కోసం మందకృష్ణను స్ఫూర్తిగా తీసుకొని పోరాటానికి సిద్ధపడాలని, ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని అనుకోని కూర్చుంటే మనం మన హక్కులు సాధించుకోవడం కష్టతరం అవుతుందని ప్రతి ఒక్కరూ తమ యొక్క హక్కు సాధన కోసం పోరాట పంతాను ఎంచుకోవాలని. ముస్లిం సామాజిక వర్గంలో అత్యంత వెనుకబడిన దూదేకుల కులస్తుల పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో చాలా అధ్వానంగా మారిందని. అసలు దూదేకుల అనే ఒక కులం ఉందనేటువంటి పరిస్థితి కూడా ప్రభుత్వ పెద్దలకు తెలియనటువంటి స్థితి ఉన్నది. పేరుకు మాత్రమే ముస్లిం కానీ రిజర్వేషన్ పరంగా మాత్రం బీసీ బి అవకాశం కల్పించడం జరిగింది. అత్యంత వెనుకబడిన కులాన్ని బీసీ బీలో చేర్చడం వల్ల ప్రభుత్వపరంగా ఉద్యోగాలపరంగా, విద్యార్థులకు సీట్లు పొందే క్రమంలో చాలా రకాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నటువంటి పరిస్థితి ఉన్నది, పేరుకు మాత్రమే ముస్లిము కానీ రిజర్వేషన్ పరంగా మాత్రము దాదాపు హిందువుల్లో ఫార్వర్డ్ క్యాస్ట్ తో సమానంగా చూడటం జరుగుతున్నది. ముఖ్యంగా దూదేకుల కులస్తులు బ్యాండు భజంత్రీలు వాయిస్తూ, పాత ఇనుప సామాన్, పండ్ల వ్యాపారం, పూల వ్యాపారం, స్కూటర్ మెకానిక్, చిన్నచిన్న హోటల్స్, చికెన్ సెంటర్స్ లలో పనిచేస్తూ కడు బీదరికంలో జీవిస్తున్నారు. అటు ముస్లిమ్ అని చెప్పుకోలేక ఇటు హిందువు అని చెప్పుకోలేక బ్రతక లేనటువంటి పరిస్థితి ఉంది. దూదేకుల కులాన్ని చైతన్యవంతం చేయడం కోసం ఎందరో నాయకులు ప్రయత్నం చేసినప్పటికీ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలంగా లేని కారణంగా ఉద్యమాన్ని మధ్యలోనే వదిలేసినటువంటి పరిస్థితి ఉన్నది. ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో మీడియా ద్వారా, సోషల్ మీడియా ద్వారా సమాచారాన్ని ప్రపంచవ్యాప్తంగా చేరవేసే పరిస్థితి ఉన్నందున మనకు కావలసినటువంటి హక్కుల కోసం, మనకు చెందాల్సినటువంటి వాటా కోసం, అలాగే దూదేకుల కులానికి కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఉద్యమించాలని. దీనికి అందరికీ ఏదో రకంగా ఉద్యమం చేసి ముందుండి నడిచే అటువంటి మాలాంటి నాయకులకు అండగా నిలిచి మన హక్కులు సాధించుకోవాలని కోరుచున్నాము. "అడగందే అమ్మయినా అన్నం పెట్టదు" అనే సామెత అందరికీ తెలిసిందే దూదేకుల కులస్తులు తమకు రావలసిన వాటా కోసం పోరాటం చేయంది ఎవరు మనల్ని పిలుచుకొని ఇవ్వరని గుర్తించి కులం కోసం ప్రయత్నం చేస్తున్నటువంటి వ్యక్తులకు సహకరించాల్సిందిగా కోరుచున్నాము. రాష్ట్రవ్యాప్తంగా దూదేకుల కుల కులస్తులను ఐక్యం చేయడం కోసం ఒక ఉమ్మడి జేఏసీ ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మన సమస్యలను తీసుకుపోవడానికి ప్రయత్నం చేస్తున్నామని దీనంతటికీ మీరు సహకరించాలని దూదేకుల కుల సహోదరులను వేడుకుంటున్నాం.

# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని పక్కా కార్యాచరణతో నిర్వహించాలి...

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





మన జిల్లాలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని పక్కా కార్యాచరణతో నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం క్రింద గ్రామాలు, పట్టణాలలో చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలు, షెడ్యూల్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మన గ్రామాలను, పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడం కోసం ప్రభుత్వం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ఆగస్టు 5 నుంచి 9 వరకు నిర్వహిస్తుందని అన్నారు. స్వచ్ఛదనం -పచ్చదనం క్రింద గ్రామాలలో పారిశుధ్య , త్రాగు నీటి సరఫరా, త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు పక్కాగా అమలు చేయాలని అన్నారు. జిల్లాలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో నియంత్రించాలని, కొంతమంది పంచాయతీ కార్యదర్శులు ఇతర సిబ్బంది ప్లాస్టిక్ నియంత్రణలో కృషి చేశారని, స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ద్వారా పూర్తి స్థాయిలో సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని, గ్రామాలకు , పట్టణాలకు వచ్చే దారుల వెంబడి ప్లాస్టిక్ చెత్త కనిపించవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలో ఉన్న మల్టీ పర్పస్ వర్కర్లను వినియోగించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. మన గ్రామాలలో ఉన్న సెగ్రిగేషన్ షెడ్ , డంపింగ్ యార్డ్ లను వినియోగంలోకి తీసుకొని రావాలని కలెక్టర్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు , మార్కెట్ మొదలగు పబ్లిక్ ప్లేసెస్ శుభ్రం చేయాలని , పిచ్చి మొక్కలను తొలగించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా కూలిపోయే స్థితిలో ఉన్న ప్రభుత్వ భవనాలను స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా తొలగించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ స్వచ్ఛదనం - పచ్చదనం లో నిర్దేశించిన కార్యక్రమాలను అమలు చేయాలని, అవసరమైన చోట శ్రమదానం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో నిర్వహించే శ్రమదానం కార్యక్రమానికి కనీసం 50 మంది పాల్గొనేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని గ్రామాలలో ఉన్న రోడ్ల గుంతలను పూడ్చి వేయాలని, అవసరమైన రోడ్ల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని, దీని పై ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లచే జిల్లాలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. దోమల నియంత్రణ కోసం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేయాలని, అదేవిధంగా మురికి కాలువలో, అధికంగా ఉన్న ప్రాంతాలలో దోమలు రాకుండా ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా నాటే మొక్కలు తప్పనిసరిగా ఎత్తైనవి ఉండాలని, చాలా చోట్ల ఎత్తు తక్కువ ఉన్న మొక్కలు గమనించడం జరిగిందని, సంబంధిత అధికారులు వెంటనే ఆ మొక్కలు రిప్లేస్ చేయాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి మంథని రోడ్డు పక్కన ఏ రాఘవపూర్ దాటిన తర్వాత మొక్కలను పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. త్రాగు నీటి సరఫరా నాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలని అన్నారు. జిల్లాలోని రెసిడెన్షియల్ గురుకుల విద్యాసంస్థలు, సంక్షేమ హాస్టల్ లో పారిశుధ్యం మరింత మెరుగ్గా అమలు చేయాలని, వీటిని మండల ప్రత్యేక అధికారులు తనిఖీ చేసి అక్కడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన మానవ వనరులు ఇతర సామాగ్రిని సమకూర్చుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కే రవీందర్, మున్సిపల్ కమిషనర్ లు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా అటవీ అధికారి శివయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిగా ఆర్ మల్లేశం...

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

హుజుర్ నగర్ వ్యవసాయ మార్కెట్ నుండి బదిలీ పై జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కి ఉన్నత శ్రేణి కార్యదర్శి గా వచ్చిన ఆర్. మల్లేశం శుక్రవారం నాడు భాద్యతలు స్వీకరించారు.జమ్మికుంట ఉన్నత శ్రేణి కార్యదర్శి గా పనిచేసినటువంటి గుగులోతు రెడ్డి నర్సంపేట్ మార్కెట్ కార్యదర్శి గా బదిలీ అయినారు. ఈ సందర్భంగా మార్కెట్ సిబ్బంది, మరియు పత్తి వ్యాపారస్థులు, బచ్చు భాస్కర్, నగునూరి రవీందర్, ముక్క శ్రీనివాస్, రావికంట బాబయ్య, ముక్క నారాయణ, కామిశెట్టి ప్రకాష్, దొడ్డే శ్యామ్, తదితరులు శాలువాలతో పుష్ప గుచ్చం తో ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.



# జమ్మికుంట తహసిల్దార్ గా గట్ల రమేష్ బాబు.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

జమ్మికుంట సాధారణ బదిలీలో భాగంగా గంగాధర లో విధులు నిర్వహిస్తున్న గట్ల రమేష్ బాబు జమ్మికుంట కు వచ్చారు. శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజలు, రైతులు ఏమైనా సమస్యలు ఉంటే తమను నేరుగా సంప్రదించాలని కోరారు. తమ పరిధిలోని సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని చెప్పారు.



# అంగన్వాడి కేంద్రం లో తల్లి పాల వారోత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని మల్కాపురం గ్రామ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం రోజున ఘనంగా తల్లిపాల వారోత్సవాలు చేశారు ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ సువర్ణ,హెల్త్ డిపార్ట్మెంట్ వాళ్లు వచ్చారు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తల్లిపాల ప్రాముఖ్యతను చాటారు.ఈ విషయాన్ని పురస్కరించుకొని తల్లిపాల గురించి వాటి వలన తల్లి బిడ్డలకు కలిగే లాభాల గురించి తల్లులకు అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన వెంటనే వీలైనంత తొందరగా ముర్రిపాలను ఇవ్వాలని అవి వ్యాధి నిరోధక టీకాలుగా పనిచేస్తుందని తల్లిపాలలో అన్ని రకాల పోషకాలు ఉంటాయి.ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి ఏ ఇతర పదార్థాలు ఇవ్వకూడదు ఆరు నెలల నుండి అనుబంధ పోషణ మొదలు పెట్టాలి తల్లిపాలు రెండు సంవత్సరాలు వరకు ఇవ్వాలి ఐసిడిఎస్ సూపర్వైజర్ సువర్ణ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ శైలజ విజయలక్ష్మి స్వప్న సోనీ మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## మాదిగల జాతిపిత లు అంబేద్కర్ మందకృష్ణ కు పాలాభిషేకం



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణంలో శుక్రవారం చిప్పకుర్తి జగన్ మాదిగ ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా మాదిగ జాతి పక్షాన ఐబి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి పటాసుల పేల్చి స్వీట్ పంచుతూ సంబరాలు జరుపుకున్నారుఅనంతరం చిప్పకుర్తి జగన్ మాట్లాడుతూ వర్గీకరణ కలను నెరవేర్చన మంద కృష్ణ మాదిగ 30 యేండ్ల కల, లక్షలది మంది ఆశ,ఎంతో మంది మాదిగ వీర మరణల త్యాగ ఫలితంగా, మాదిగ జాతుల్లో వెలుగులు నింపడానికి ప్రధాన కారణమైన వ్యక్తి అంబేద్కరుడు సుప్రీంకోర్టు తీర్పుతో యావత్ మాదిగ జాతి ప్రజలలో సంబరాలు అంటాయి మంద, కృష్ణ చేసిన పోరాటానికి మాదిగ జాతి మనసారా జేజేలు పలుకుతుంది అంటు పేర్కొన్నారుఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ కౌన్సిలర్ రేగుంట చంద్రశేఖర్ ఎమ్మార్పీఎస్ మంచిర్యాల జిల్లా ఇన్చార్జ్ శరత్ జిల్లా అధ్యక్షులు చెన్నూరు సమ్మయ్య ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు చిప్పకుర్తి మల్లేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు గుడిసెల దశారథం చంద్ర శేఖర్ కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెగుంట రమేశ్ చిప్పాకుర్తి రాజు ఐలయ్య బచ్చలి మల్లేష్ అవునూరి ప్రమోద్ టిఆర్ఎస్వి నాయకులు నక్క తిరుపతి ఆవునూరి శ్రీనాథ్ సాయికుంట మాదిగ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// హాలియా//







నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో,మరియు ఇబ్రహీంపేట.1 కేంద్రంలో గర్భిణీలకు పాలిచ్చే తల్లులకు కిశోర బాలికలకు మీటింగ్ ఏర్పాటు చేయనైనది, కార్యక్రమంలో భాగంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ పుట్టిన గంటలోపే బిడ్డకు ముర్రు పాలు పట్టించాలని అలా ఇవ్వడం వలన అనేక రోగాలనుండి కాపాడుతాయి తల్లిపాలలో మైక్రో న్యూట్రిషన్స్ కలిగి ఉంటాయని ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు ఇవ్వాలి, ఇతర పదార్థాలు ఏమీ ఇవ్వరాదని అవి బిడ్డకు సంపూర్ణ ఆహారమని త్వరగా జీర్ణం అవుతాయి అనారోగ్యాల నుండి కాపాడుతాయి మెదడు అభివృద్ధికి సహాయపడతాయి తల్లి బిడ్డకు మధ్య అనుబంధాన్ని పెంచుతాయి తల్లి పాలు బిడ్డకు ఉత్తమమైన పోషకాహారం, తల్లి పాలు ఇవ్వడం వలన తల్లికి కలిగే లాభాలు ప్రసవం తర్వాత, అధిక రక్తస్రావం నుండి , రక్తహీనత నుండి కాపాడతుంది, గర్భధారణ ఆలస్యం చేయడానికి సహాయపడుతుంది, అండాశయ రొమ్ము క్యాన్సర్ లాంటి ప్రమాదాల నుండి కాపాడుతుంది, ఆరు నెలలు నిండిన తర్వాత వయసుకు తగిన ఆహారం, అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే బాలమృతం రోజుకు 100 గ్రాములు చొప్పున రోజుకు రెండుసార్లు కలిపి తినిపించాలి, కూరగాయల గుజ్జు, పండ్ల గుజ్జు రోజు రెండు టేబుల్ స్పూన్స్ తినిపించాలి, ఇలా తల్లిపాలతో పాటు అదనపు ఆహారము రెండు సంవత్సరాల వరకు బిడ్డకు తినిపించాలి ,తల్లిపాలు సురక్షితమైనవి సులభంగా జీర్ణం అవుతాయి, తదుపరి ర్యాలీ నిర్వహించనైనది ఈ కార్యక్రమంలో, డాక్టర్ అనసూయ, సిహెచ్ఓ, ఎసిడిపిఓ కే సువర్ణ గారు, సూపర్వైజర్ రమాదేవి , సుజాత మంజుల విజయలక్ష్మి కల్పన నర్మద వజ్రమ్మ పుష్ప హనిమి వర్ధన బాజీదాబేగం గౌస్యాబేగం గర్భవతులు బాలింతలు కిశోర బాలికలు , పురుషులు,పాల్గొనడం జరిగింది

## ఐ టి ఐ లో మూడవ విడత ప్రవేశాలకు దరఖాస్తులు...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లా లోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణ సంస్థలలో ఆగస్టు 2024-25 వ విధ్యా సంవత్సరం ప్రవేశాలకు మిగిలి వున్న సీట్ల కోసం మూడవ విడత 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ ఎస్ఎస్సి మెమో, బోనఫైడ్, కాస్ట్, ఆధార్, టిసి, ఇతర ధ్రువపత్రాలను స్కాన్ చేసి ఆన్ లైన్ నందు దరఖాస్తులు చేసుకొనవలెను. ఇట్టి దరఖాస్తులు ఈ నెల 02 నుండి12 వరకు %ఉఱ్‌.వశ్రీఱఅస్త్రుఱఖ.స్త్రశీఙ.ఱఅ షవఎంఙవ% నందు ఆన్ లైన్ లో వెరిఫికేషన్ ఫీజు రూ.100 చెల్లించి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరు. 01-08-2024 నాటికి 14 సం.ల వయసు పూర్తి అయినవారు అర్హులు. అభ్యర్థులు తమ సొంత సెల్ ఫోన్ నెంబర్ మరియు ఈ-మెయిల్ ఐడి ఉపయోగించగలరు. అప్లై చేసినపుడు ఉపయోగించినటువంటి ఫోన్ నెంబర్ , ఈ-మెయిల్ ఐడిలను ఐ.టి.ఐ పూర్తయ్యేవరకు మార్చకూడదు. మార్చినచో అడ్మిషన్ కాన్సిల్ అయ్యే అవకాశం ఉంది. రిజిస్ట్రే షన్ చేసిన ప్రతి అభ్యర్థి తమకు నచ్చిన ట్రేడ్లలో ఎక్కువ ఐ.టి.ఐ లలో ఆప్షన్లను ఎంచుకోగలరు. కావున ఇట్టి అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగపరుచుకోవాలని పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపల్ కన్వీనర్ బుసిరెడ్డి వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలియపరిచినారు.

## పాము కాటుతో వ్యవసాయ కూలి మృతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// నాగార్జున సాగర్ నియోజక వర్గం// నల్లగొండ జిల్లా//



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం తిరుమలగిరి సాగర్ మండలం యల్లాపురం తండ గ్రామానికి చెందిన కుర్ర కంసాలి వయస్సు 56 సంవత్సరాలు.వృత్తి వ్యవసాయ కూలీ. కుర్ర కంసాలి అనే మహిళా ప్రతిరోజు వ్యవసాయ కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నది. రోజువారి లాగానే నిన్న కూడా వ్యవసాయ కూలీ పనులకు వెళ్ళినది, మధ్యాహ్నం భోజనం తర్వాత వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ తోటి కూలి వారితో మాట్లాడుకుంటూ కలుపుతీస్తున్నది. ఆ సమయంలో పక్కనే ఉన్న కంపచెట్లల్లో నుండి ఒక పాము తన వెనకవైపు నుండి కాళ్ళ సందులో వచ్చినది. దానికి అనుకోకుండా కాళ్లు తగలడం వలన ఎడమ కాలుపై కాటు వేసినది.అది గమనించిన తోటి వ్యవసాయ కూలీలు పాము పాము అని అరవగా పాము పారిపోయినది. కంసాలి కాలు పైన ఉన్న పాము కాటు చిన్న రక్తపు మరకను పాముకాటుగా గుర్తించారు.ఆ తరువాత తోటి వ్యవసాయ కూలీలు కంసాలికి ఇంటికి తీసుకెళ్లారు. అక్కడి నుండి ఆటోలో నాగార్జునసాగర్ కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రికి వైద్యం కొరకు తీసుకెళ్లారు.అప్పటికే పరిస్థితి విషమించది. హాస్పిటల్లో వైద్యం జరుగుతుండగా మరణించడం జరిగింది. తోటి మహిళా వ్యవసాయ కూలి పని చేసుకుంటూ పాముకాటుతో మరణించడంతో కుటుంబంలో మరియు గ్రామంలో విషాద పరిస్థితిలో ఏర్పడినది.

## కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ సంబరాలు

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం

ప్రజాగొంతుక న్యూస్ జూలై 02, కీసర ప్రతినిధి.



మేడ్చల్ జిల్లా, కీసర మండలం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ సంబరాలు జరుపుకున్నారు, ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును హర్షిస్తూ స్వాగతిస్తూ కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి అలాగే మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కీసర మండల దళిత మాదిగ నాయకులు. 30 సంవత్సరాల సుధీర్గ ఏబీసీడి వర్గీకరణ ఉద్యమం మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటంతోనే సాధ్యపడిందని కీసర మండల ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలో ఏర్పడిన ధర్మాసనం షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగలు ఏబీసీడీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వాలకి హక్కు కల్పించటం 30 సంవత్సరాల మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటం ఫలితమే. ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టులో ఏడుగురు ధర్మాసనం షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల ఏబిసిడి వర్గీకరణకు సానుకూలంగా తీర్పు ఇచ్చినందుకు, 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం విజయ తీరాలకు చేరుకున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ కీసర మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి అలాగే మందా కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుతూ సంబరాల్లో పాల్గొన్నారు. మందకృష్ణ నాయకత్వంలో మొదలైన ఈ పోరాటం వర్గీకరణ కోసం కాకుండా ఆరోగ్యశ్రీ ఫలాలు, వికలాంగుల వృత్తుల పెన్షన్, చిన్నపిల్లల గుండె జబ్బుల ఆపరేషన్ కోసం సమాజంలో అనేక పోరాటాలకు శ్రీకారం చుట్టి ఈరోజు షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల విద్య, ఉద్యోగ, ప్రమోషన్లకై, మాదిగ మాదిగ ఉపకులాలు నాయకత్వంలో 25 శాతం జనాభాకు వర్గీకరణ కల సహకారమైనది. రక్తనైన చిందిస్తాం వర్గీకరణ సాధిస్తాం అని చెప్పి ఈరోజు ఆ వర్గీకరణ సాధించిన ఘనత మాదిగ మాదిగ ఉపకులాలది, ఈ యొక్క వర్గీకరణ ఉద్యమంలో ప్రాణాలు పోగొట్టుకున్న అమరులకు ఈ యొక్క విజయం అంకితం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మొరుగు ముత్యాలు, బక్కని నర్సింగ్ రావు, చోక్కాపురం శ్రీరాములు, బీఎస్పీ మేడ్చల్ నియోజకవర్గం అధ్యక్షుడు బోడ జంగయ్య, చినింగని మల్లేష్, గోధుమ కుంట గ్రామ మాజీ ఉపసర్పంచ్ మంచాల రాజలింగం, అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు బక్కని కుమార్, కీసర మండల అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు మొరుగు రవీందర్, మాజీ ఉపాధ్యక్షులు బంటు శ్రీనివాస్, అడ్వకేట్ బోడ శ్రీనివాస్, చీర్యాల గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోడ నర్సింగ్ రావు, కొమ్ము నరసింహ, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చినింగని బాలరాజ్, కీసర మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చినింగని నరసింహ, మేడ్చల్ జిల్లా స్వచ్ఛ భారత్ కన్వీనర్ చినింగని సుధాకర్, కీసర మండలం అంబేద్కర్ సంఘం కోశాధికారి కానుకుంట్ల శ్యాం కుమార్, సంయుక్త కార్యదర్శి కట్ట శంకరయ్య , కంచ మీద సంతోష్, మొరుగు నవీన్ ఎర్ర సాయిలు, మధుసూదన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మీసాల గోవర్ధన్ కి ఘనంగా సన్మానం



మీసాల గోవర్ధన్ ని సన్మానిస్తున్న కోదాడ నియోజకవర్గ పట్టణ మండలాల అధ్యక్షులు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లో విజయ కాలనీ సిలోయ%శీ% వర్షిప్ సెంటర్లో కోదాడ నియోజకవర్గం నుంచి 6 మండలాలు టౌన్ క్రైస్తవ నాయకులు నూతనంగా జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షునిగా ఎన్నికైన బ్రదర్ మీసాల గోవర్ధన్ ని శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మీసాల గోవర్ధన్ మాట్లాడుతూ క్రైస్తవ సమాజం కోసం ఐక్యత కోసం లోకంలో క్రీస్తు సారూప్యాన్ని కనపరుద్దామని జిల్లాలో ఉన్న పాస్టర్లు అందరూ ఐక్యమత్యంతో ఉండి క్రైస్తవ సమాజ అభివృద్ధిని సాధించాలని కోరారు. ప్రేమతో తనని సన్మానించిన కోదాడలో ఉన్న మండలాల అధ్యక్షులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ బ్రదర్ రామారావు, కోదాడ పట్టణ అధ్యక్షులు రెవరెండ్ పాల్ చారి, అనంతగిరి మండల అధ్యక్షులు మాదాసు రాము జకర్యా, చిలుకూరు మండల అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు యు, సత్యంబాబు, చిలుకూరు ప్రధాన కార్యదర్శి రవితేజ, తదితరులు పాల్గొన్నారు

## వినియోగదారుల మన్ననలు పొందాలి

మధు మొబైల్ ను ప్రారంభించిన పాస్టర్ బ్రదర్ థామస్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: మొబైల్ వ్యాపారంలో వినియోగదారుల మన్ననలను పొందాలని భీమారం నిజ దేవుడు ఏసుక్రీస్తు మినిస్ట్రీస్ పాస్టర్ బ్రదర్ థామస్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ రాజధాని టీ స్టాల్ పక్కన నిర్వాహకులు భోగరాజు మధు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన మధు మొబైల్ షాప్ ను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నూతన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా మొబైల్ వ్యాపార రంగంలో వినియోగదారులకు సేవలు అందించి వ్యాపారంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోట శ్రీనివాస్, గుడిపురి ప్రభాకర్, కోట మర్యాదాస్, మార్క్, విజయ్, సీమోన్ తదితరులు పాల్గొన్నారు

## తల్లిపాల వారోత్సవాలు

ప్రజాగొంతుక న్యూస్ జులై 02, కీసర ప్రతినిధి




మేడ్చల్ జిల్లా: కీసర మండలం, ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించబడతాయి అందులో భాగంగా టి ఎస్ సి హాస్పిటల్లో గర్భిణీలకు తల్లిపాల వలన కలిగే లాభాల గురించి తెలియజేయడం జరిగాయి, తల్లి నుండి మొదటగా వచ్చే పాలు ముర్రుపాలు అంటారు. ఇందులో కొలెస్ట్రాల్ ఉంటాయి. బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి ఉంటుంది. పిల్లలలో ఐక్యూ పెరుగుతుంది, తల్లి బిడ్డల అనుబంధం ఏర్పడుతుంది. తొందరగా జీర్ణం అవుతుంది, ఎటువంటి ఖర్చు లేకుండా ఈ పాలు తల్లి నుండి దొరుకుతాయి అని ఈ సమావేశంలో చెప్పడం జరిగింది, ఇందులో ఈ సమావేశంలో భాగంగా సూపర్వైజర్ యశోద అంగన్వాడీ టీచర్స్, తల్లులు పాల్గొన్నారు..

## సుప్రీంకోర్టు తీర్పుతో మాదిగలకు న్యాయం



అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కత్తుల ప్రశాంత్
ముంచితల్లో అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సంబరాలు
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

సుప్రీంకోర్టు తీర్పుతో మాదిగలకు న్యాయం జరుగుతుందని అంబేద్కర్ యువ జన సంఘం అధ్యక్షుడు కత్తుల ప్రశాంత్ అన్నారు.ముంచింతల్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. అదేవిధంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఉద్యమంలో ప్రాణాలర్పించిన నేతలకు ఈ విజయం అంకితం చేస్తున్నాం అన్నారు.ప్రక్రియ వేగవంతానికి చొరవ తీసుకున్న ప్రతివాక్కరికి కి ధన్యవాదాలు అంటూ,ఏనాడైనా ధర్మమే గెలుస్తుందని 2004 నవంబర్ 5న మా అధినేత మందకృష్ణ మాదిగ చెప్పారని గుర్తు చేశారు.అధర్మం తాత్కాలికమైనా..ధర్మమే గెలుస్తుందని చెప్పారని ఇప్పుడు అలాగే జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. మాకు అనుకూలంగా తీర్పునిచ్చిన జడ్జిలకు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం ఉపాధ్యక్షులు జొన్నాడ యాదగిరి,పృథ్వి రాజ్,ముచింతల్ యువత పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయండి :: జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.




ములుగు ఆగస్టు 2: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రు లలో ప్రసవించే తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించి, ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర రీ.ఎస్. తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, డి.ఎఫ్.ఓ. రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా శిశు సంక్షేమశాఖ, వైద్యారోగ్య శాఖలు సమన్వయంతో తల్లిపాలతో తల్లులు, పిల్లలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కలిగించాలని, ముఖ్యంగా బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే , వీలైనంత త్వరగా తల్లిపాలు ప్రారంభించేలా చూడాలని ,బిడ్డ మొదటి ఆరునెలల వయసు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇప్పించడం, ఆరు నెలల తర్వాత అనుబంధ కుటుంబ ఆహారం అందించే విధానం అలవాటు చేయాలన్నారు. రెండేళ్ల వయసు వరకు, వీలైనంత ఎక్కువకాలం తల్లిపాలు ఇప్పించడం, సరైన పోషణ విధానం పాటించడంపై వివరించాలని పేర్కొన్నారు. ఆగస్టు మొదటి వారంలో నిర్వహించే ఈ అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించి మెరుగైన ఫలితాలు రాబట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనిన, జిల్లా ఆరోగ్య వైద్యాధికారి అప్పయ్య, జిల్లా విద్యా శాఖాధికారి పాణిని, ఇతర జిల్లా అధికారులు, సీడిపిఓలు శిరీష , ప్రేమలత ముత్తమ్మ , సూపర్వైజర్లు, ప్రాజెక్ట్ స్థాయి కోఆర్డినేటర్లు వెంకట రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ చీఫ్ అడ్వైజర్ గా నియమితులైన డాక్టర్ కొత్తపల్లి సిల్వి కి సన్మానం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట పాస్టర్ ఫెలోషిప్ చీఫ్ అడ్వైసర్ గా నియమితులైన కొత్త పల్లి సిల్వి ని శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో కోదాడ నియోజకవర్గ ఆరు మండలాలు టౌన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొని ఘనంగా సన్మానించారు. పాస్టర్ సిల్వి సేవలు జిల్లా క్రైస్తవానికి ఎంతో అవసరమై ఉన్నాయని వారన్నారు. పాస్టర్ సిల్వి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కమిటీ జిల్లాలో క్రైస్తవ సమాజం కొరకు నమ్మకంగా పనిచేస్తుందని క్రైస్తవ ఐక్యతని క్రీస్తు ప్రేమని చాటుతుందని నాపై నమ్మకం ఉంచి జిల్లా పెద్దలు అధ్యక్షులు అందరూ కలిసి కమిటీకి చీఫ్ అడ్వైజర్ గా నియమించారని తెలిపారు. కోదాడ నుండి వచ్చి మండలాలు పట్టణ కమిటీ అధ్యక్షులు తనను సన్మానించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కోదాడ నియోజకవర్గ ఉపాధ్యక్షులు బ్రదర్ రామారావు, కోదాడ పట్టణ అధ్యక్షులు రెవరెండ్ పాల్ చారి, అనంతగిరి మండల అధ్యక్షులు మాదాసు రాము జెకర్యా, చిలుకూరు మండల అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు సత్యంబాబు, చిలుకూరు ప్రధాన కార్యదర్శి రవితేజ, తదితరులు పాల్గొన్నారు



## నరేంద్ర మోడీ,మందకృష్ణ మాదిగ కి చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజా గుంతక పెద్దపెల్లి ప్రతినిధి :



పెద్దపల్లి పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా బిజెపి దళిత మోర్చా పల్లె సదానందం ఆధ్వర్యంలో నిన్న భారత దేశం అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ ఎస్టీ వర్గీకరణ ఇచ్చిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు మందకృష్ణ మాదిగ కి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. గత 30 సంవత్సరాల నుండి మందకృష్ణ మాదిగ పోరాటం చేసినటువంటి ఉద్యమ ఫలితం బిజెపి తోని సాధ్యమైందిఈ కార్యక్రమంలో వడకపూర్ ఆనంద్, బంద కరుణాకర్, కొప్పుల శ్రీనివాస్, జంగా చక్రధర్ రెడ్డి, మోరే మనోహర్, మొలుగురి రాజవీరు, ముస్త్యాల సంతోష్, కొమరిసేటి రమేష్, రాజం కొమరయ్య, రాంపల్లి మల్లేష్, మల్యాల నరసింహారావు, శంకరయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మండల సిపిఐ లికార్యదర్శిగా మారుపాక వెంకటేశం

సహాయ కార్యదర్శిగా బత్తిని నరేష్ ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూర్ మండల కేంద్రంలో గురువారం రోజున జరిగిన సిపిఐ ఆత్మకూరు మండల నిర్మాణం కౌన్సిల్ సమావేశం మారుపాక మల్లేష్ గారి అధ్యక్షతన జరిగినది కౌన్సిల్ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శిగా మారుపాక వెంకటేష్, సహాయ కార్యదర్శిగా బత్తిని నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన మండల కార్యవర్గ కౌన్సిల్ సభ్యులకు మరియు సిపిఐ జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ మాకు ఇచ్చిన బాధ్యతలను దృష్టిలో ఉంచుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం,ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని నిత్యం ప్రజల మధ్యనే ఉంటామని, ప్రభుత్వం నుండి వచ్చే ప్రతిఫలాలు అర్హులైన పేద ప్రజలకు అందేలా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు , సిపిఐ పార్టీగా ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తున్నామని తెలిపారు

## ఆర్బీఎస్కె పరీక్ష... ఆరోగ్య రక్ష

ప్రజా గొంతుక న్యూస్
ఆర్బీఎస్కె మొబైల్ హెల్త్ టీమ్ డాక్టర్ సుధాకిరణ్ మెడికల్ అఫిసర్



నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో ఉన్నా తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ఆర్బీఎస్కె మొబైల్ హెల్త్ టీమ్ డాక్టర్ సుధాకిరణ్ మెడికల్ అఫిసర్ వారి టీమ్ ఆధ్వర్యంలో ఈరోజు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. సుధాకిరణ్ మేడం మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే చదువు, క్రీడల్లో రాణిస్తారు. అని అన్నారు కొందరికి చిన్న వయసులోనే పలు రకాల అనారోగ్య సమస్యలు వెంటా డుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల విద్యా ర్థులకు తల్లిదండ్రులు కొందరు నిరాక్షరా స్యులు కావడంతో వైద్య సేవలపై అంతగా దృష్టి సారించడం లేదు. సకాలంలో వైద్యం చేయించక పోవడం వల్ల పిల్లల యొక్క ఎదుగుదలపై ప్రభావం చూపుతోంది. ప్రధానంగా దంత సమస్యలు, కంటి జబ్బులు, పౌష్టికాహార లోపం తదితర వ్యాధులు విద్యార్థుల్లో తలెత్తుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలకు పరీక్షలు చేయడంతో పాటు.. వైద్య సేవలందిచడం జరుగుతుంది అని ఆమె అన్నారు ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న ప్రభుత్వ బడులు, అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నాం. వారి జబ్బులు గుర్తించి ఉచిత వైద్య సేవలు అందేలా ప్రభుత్వ జిల్లా ఆసుప్రతి వరకు వైద్యం అందించడానికి చొరవచూపుతున్నాం.విద్యార్థుల,తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నాం.బాలలకు పుట్టుకతో ఉన్నా సమస్యలు కంటి సమస్య పండ్ల సమస్య చర్మ వ్యాధులు, పిల్లలకు హెల్త్ అవేరేనెస్ గురించి హెల్త్ పరీక్షలు చేయడం జరిగింది ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ రాయ్, ఏ.ఎన్.ఎమ్ , స్వప్న, ఫార్మా సిస్ట్ మధుకర్, హాస్టల్ ఏ.ఎన్.ఎమ్ మౌనిత తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

## ఘనంగా తల్లిపాల వార్షికోత్సవం



గోపాల్ పేట:- మండల కేంద్రంలోని నాల్గవ అంగన్వాడి కేంద్రం లో గురువారం ఘనంగా తల్లిపాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.హెచ్.సి కృష్ణ కుమారి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అవగాహన కల్పించారు తల్లిపాలలో అధిక పోషక విలువలు ఔషధ గుణాలు ఉంటాయని శిశు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఆమె అన్నారు గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ వార్షికోత్సవంలో పి హెచ్ సి కృష్ణకుమారి, సూపర్వైజర్స్, ఏ.ఎన్.ఎం, వెంకటమ్మ, ఏడబ్ల్యూటి విజయ, ఆశా వర్కర్స్, గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలు పాల్గొన్నారు

## కుల్కచర్లలో భక్తిశ్రద్ధలతో గ్రామ దేవత పోచమ్మ బోనాలు



కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ : వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో గ్రామ దేవత పోచమ్మ తల్లికి అంగరంగ వైభవంగా ఆశడమాసం బోనాలు ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.దేవాలయ ప్రాంగణంలో పువ్వులతొ,పచ్చని తోరణాలతొ యువకులు అలంకరించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రీ శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారికి గ్రామంలోని మహిళలంతా భక్తిశ్రద్ధలతో కోడిపుంజులతో బోనాలు సమర్పించారు. మహిళలు తెలంగాణ సాంప్రదాయ బద్ధంగా మట్టి కుండలో అమ్మవారికి నైవేద్యం సమర్పించి వారి యొక్క మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సంవత్సరము కూడా వర్షాలు బాగా పడి రైతులు మంచి పంటలు పండించుకొని అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, దళిత సంఘం నాయకులు, యువకులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్...




రేవల్లి. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఏడుగురు బిఆర్ఎస్ మాజీ సర్పంచులను ముందస్తు అరెస్టును పోలీసులు చేశారు. మాజీ సర్పంచులు చలో హైదరాబాద్ పిలుపుమేరకు వెళ్తున్నారని శుక్రవారం రేవెల్లి మండల కేంద్రంలో మాజీ సర్పంచ్లను బిఆర్ఎస్ నాయకులను మందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా చెన్నారం సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్న బిఆర్ఎస్ సర్పంచ్లను ముందస్తు అరెస్టు చేసి బిఆర్ఎస్ నాయకులపై తన క్రూరత్వాన్ని చాటుకున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచులు ఉన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి

వలిగొండ ఆగస్టు 2 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలంలోని నరసాయగూడెం కల్వర్టు వద్ద శుక్రవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో.అతి వేగంగా వస్తున్న కారు టీవీఎస్ ఎక్సెల్ పై వెళ్తున్న ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన పల్లెపు నరసయ్య వయస్సు 60 సంవత్సరాలు సు.కారు ఢీకొనడంతో తలకు బలమైన దెబ్బలు తగలడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు మృతిని కుమార్తె మమత భర్త అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని వలిగొండ ఎస్సై డి మహేందర్ తెలిపారు

## ఉపాధ్యాయులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

తేదీ 2 ఆగస్టు 2024 నాడు ఎల్బీ స్టేడియం లో 30,000 మంది ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారికి వారి పెయింటింగ్ ను గీసి బహుకరిస్తున్న దృశ్యం. పాఠశాలలో ప్రమోషన్లు మరియు బదిలీలు, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం, పాఠశాలలో స్కావెంజర్లను ఏర్పాటు చేయడం, పాఠశాలకు ఉచిత కరెంటు సరఫరా చేయడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ పాఠశాలలకు పునర్ వైభవం తెస్తున్న సందర్భంగా కృతజ్ఞతా పూర్వకంగా ఈ చిత్రాన్ని వేసి, బహుకరించినట్లు కూరెళ్ళ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగోజిగూడెం మండలం చౌటుప్పల్ గారు తెలిపారు



# స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి:: జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

**స్వచ్ఛదనం-పచ్చదనం**

**నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు.**

**ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్,ములుగు.**



ములుగు ఆగస్టు 2: ఈ నెల5 నుండి 09వ తేది వరకు కొనసాగనున్న 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, డి.ఎఫ్.ఓ. రాహుల్ కిషన్ జాదవ్లతో కలసి అన్ని మండలాల స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, ఏ.పీ.ఎంలు, పంచాయతీ కార్యదర్శులతో స్వచ్ఛదనం - పచ్చదనంపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలలో ఐదు రోజుల పాటు చేపట్టాల్సిన కార్యక్ర మాల గురించి తెలియజేశారు. గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, కార్యదర్శి, ఆశా కార్యకర్త, వీ.ఓలతో కమిటీని ఏర్పాటు చేసుకుని నిర్దేశిత కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలోని ఆసక్తి గల యువతను, పాఠశాలల హెచ్.ఎంలు, మెడికల్ ఆఫీసర్లను కూడా కమిటీలో ప్రాతినిధ్యం కల్పించవచ్చని సూచించారు. తక్షణమే కమిటీలను ఏర్పాటు చేసుకుని, మండల ప్రత్యేక అధికారుల సమక్షంలో సమావేశాన్ని నిర్వహించి స్పష్టమైన కార్యాచరణను రూపొందించుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నందున అధికారులు మొదలుకుని క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతిఒక్కరూ అంకితభావంతో పనిచేయా లని, ఎవరూ సెలవులు పెట్టకూడదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తనతో పాటు ఇతర జిల్లా స్థాయి అధికారులు ఆకస్మికంగా సందర్శించిన సమయాలలో ఎక్కడైనా నిర్వహణపరంగా లోపాలు ఉంటే, సంబంధిత అధికారులు, సిబ్బందిని బాధ్యులుగా పరిగణించి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన నివేదికలను రోజువారీగా సమర్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున పారిశుధ్యం పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని హితవు పలికారు. అదేవిధంగా త్రాగునీటి సరఫరా వ్యవస్థను నిశితంగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని, ఎక్కడైనా మలేరియా, డెంగ్యూ వంటి కేసులు నమోదైతే తక్షణమే స్పందిస్తూ యుద్ధప్రాతిపదికన నియంత్రణ చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ముగిసిన అనంతరం కూడా శానిటేషన్, వాటర్ సప్లై తీరుతెన్నులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, మరో రెండుమూడు నెలలపాటు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వీలుగా అందరినీ భాగస్వాములు చేస్తూ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ప్రారంభం రోజున ఎక్కడికక్కడ ర్యాలీలు నిర్వహించాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులకు వ్యాసరచన వంటి పోటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు, డంపింగ్ యార్డులను సందర్శించి పచ్చదనం పెంపొందేలా విరివిగా మొక్కలు నాటాలని, ఎక్కడైనా మొక్కలు చనిపోతే, వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటాలని సూచించారు. పాఠశాలలు, వసతి గృహాలు, ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ సెంటర్లు తదితర చోట్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకో వాలని, వాటి ఆవరణలు, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి వనమహోత్సవం లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. మంచి నీటి ట్యాంకులను శుభ్రం చేయించి, క్లోరినేషన్ జరిపించాలని, నివాస ప్రాంతాల నడుమ మురుగు నీరు, వర్షపు జలాలు నిలువ ఉండకుండా చూడాలన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం నిర్వహణలో ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు క్రియాశీలకపాత్ర పోషించాలని, మండల ప్రత్యేక అధికారులు నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల మహిళలను, స్థానిక నాయకులను, యువజన సంఘాలను భాగస్వాములు చేస్తూ పంచాయతీ కార్య దర్శులు, ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ వర్గాల వారందరు స్వచ్ఛదనం - పచ్చదనంలో పాలుపంచుకుని జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్ల ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా కృషి చేయాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, డి సి ఎస్ ఓ రాంపతి, డి సి ఓ సర్దార్ సింగ్, డి డబ్ల్యూ స్వర్ణ లత లీనిన, డి ఎమ్ అండ్ హెచ్ ఓ అప్పయ్య, జెడ్పీ సి ఈ ఓ, డి పి ఓ, ఏ పి డి, ఎంపిడి ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మంత్రి సీతక్క మీద బిఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలపై భగ్గుమన్న కోరుట్ల కాంగ్రెస్

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆదేశాలతో శుక్రవారం రోజున కోరుట్ల పట్టణ మరియు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఎన్నో ఆశలు,ఆశయాలతో,ఆకాంక్షలతో సోనియా గాంధీ ఆశీస్సులతో ఏర్పాటు జరిగిందని,కానీ గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అసమర్థత విధానాల వల్ల రాష్ట్రం వెనక్కి పోయింది.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణం బాధ్యత తీసుకుని ఆమోదయోగ్యం అయినా రీతిలో, ఇచ్చిన హామీలను నెరవేరుస్తు రాష్ట్రాన్ని ముందుకు తీసుకు పోతున్న అంశం,ఏక కాలంలో రైతు రుణమాఫీ,స్కిల్ యూనివర్సిటీ శంకుస్థాపన, వేల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి రావడం, మొదలగు విప్లవాత్మక పనుల వల్ల ప్రజల్లో రేవంత్ రెడ్డి సర్కార్ పాలన పట్ల ఒక మంచి అభిప్రాయం వ్యక్తం అవుతున్న వేళ సీఎం రేవంత్ రెడ్డి పేరు ప్రతిష్టలను దెబ్బ తీయాలనే కుటిల రాజకీయ ప్రయత్నంలో భాగమే రేవంత్ రెడ్డి పై ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని అనే అంశం అని అన్నారు..కాంగ్రెస్ ప్రజా సర్కార్ మహిళలను చిన్న చూపు చూస్తోందని,విలువ ఇవ్వడం లేదని బిఆర్ఎస్ నాయకులు శ్రేణుల నిరసనలు అర్థరహితం,ఆలోచన రాహిత్యం రాజకీయ కుట్ర అని అన్నారు..నాడు కౌశిక్ రెడ్డి మాజీ గవర్నర్ తమిళ సై మీద చేసిన అనుచిత వాక్యలు,మొన్న అసెంబ్లీలో మంత్రి సీతక్క మీద ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు చేసిన వాక్యలకు పూర్తి బాధ్యత కేసీఆర్, కేటీఆర్ లు తీసుకుని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.. బిఆర్ఎస్ పార్టీ వాళ్లకు అధికారం కోల్పోవడంతో పాటుగా ఆలోచన విచక్షణ కోల్పోయి, ప్రజా ప్రభుత్వ రథసారథి రేవంత్ రెడ్డి మీద విషం చిమ్ముతున్నారని ఇది సబబు కాదని, ఎవరి ప్రభుత్వం మహిళా గౌరవం,భద్రత, మహిళా అభివృద్ధి,అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని అనేది ప్రజలకు స్పష్టంగా తెలుసని, మహిళలను అడ్డు పెట్టుకుని, బురద చల్లే శిఖండి రాజకీయాలు తగవు అని కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు హితవు పలికారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు,కోరుట్ల పట్టణ మరియుమండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పుతో మూడు శతాబ్దాల పోరాట విజయం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ దళిత సంఘ నాయకుల ఆధ్వర్యంలో మాదిగ మాదిగ ఉపకులాల సంఘాలతో %బాజ% వర్గీకరణ అనుకూలంగా సుప్రీంకోర్టులో తీర్పు రావడంతో సంతోషంగా మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి ఘన నివాళులు అర్పించడం జరిగినది, మూడు శతాబ్దాల సుదీర్ఘ ఉద్యమ పోరాట ఫలితం, ఎంతోమంది అమరులైనారు వారి త్యాగాలు వృధా కాలేదు, ఈ వర్గీకరణ విజయం అమరులకు అంకితం చేస్తూ,, వర్గీకరణ ఉద్యమానికి, వర్గీకరణ ఫలితం రావడానికి సహకరించిన న్యాయవాదులకు, ఉద్యమ కారులకు, రాజకీయ పార్టీలకు, మేధావులకు, మహనీయులకు, దండోరా ఉద్యమ నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా మా హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి ఘన నివాళులు అర్పించి పాలాభిషేకం చేయటం జరిగినది, ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు ఆదాసు విక్రమ్, మంద కిషోర్, దండు రవి, చిత్రం శ్యాము, పెరిక శ్రీను, దండు మహేష్, పగిడి నరసింహ, కాంపల్లి రవి, కిన్నెర భాస్కర్, ఆత్మకూర్ వెంకటేష్, దుబ్బ ముత్తయ్య, పిల్లిపాక రమణ, తదితరులు పాల్గొన్నారు,

# మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టులు

**తాజా మాజీ సర్పంచుల అరెస్టును ఖండిస్తున్నాం**

**సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి**

**ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం**



సర్పంచుల పెండింగ్ బిల్లను తక్షమై విడుదల చేసి సర్పంచులను ఆదుకోవాలని సర్పంచ్ ల రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేపట్టిన చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని వెళ్లకుండా సర్పంచులను ముందస్తుగా అరెస్టు చేయడం సరైంది కాదని సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి అన్నారు సర్పంచ్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని శాంతియుతంగా నిర్వహించబోయే కార్యక్రమాన్ని విఘాతం కలిగించడం సరైన పద్ధతి కాదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్నప్పటికీ పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా సర్పంచులను ఇబ్బందుల గురి చేస్తున్నారన్నారు తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేసిన తర్వాతే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని సర్పంచ్ల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తమ యొక్క అభిప్రాయాలను చెప్పుకునే అవకాశం కూడా కల్పించకుండా సర్పంచ్లను అక్రమ అరెస్టులు చేయడం సరైనది కాదని అన్నారు సుమారు మండలంలో 26 గ్రామపంచాయతీలు ఉండగా ఇప్పటివరకు సుమారు మూడు కోట్ల రూపాయలు గ్రామ పంచాయతీలకు రావాల్సిందన్నారు అప్పులు చేసి సర్పంచులు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు అయినప్పటికీ వారికి బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులు పెట్టడం సరైనది కాదన్నారు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సర్పంచ్ల సమస్యలు పరిష్కరించి నిధులను విడుదల చేస్తామని చెప్పి నేడు అధికారంలోకి రాగానే సర్పంచ్లను పట్టించుకోవడం లేదన్నారు తక్షణమే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో నరెడ్ల బాల్ రెడ్డి ,వడ్డేపల్లి మల్లారెడ్డి ,ముశిని రాజు, తాతిరెడ్డి శశిధర్ రెడ్డి , మహమ్మద్ ఆజాం, శివరాత్రి రాజనర్స్, కోనేటి స్వామి ,పర్వతం మధు ప్రసాద్ తదితరులున్నారు.

# ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టులో తీర్పు ఇచ్చినందుకు ములుగు పట్టణంలో ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు.

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు ఆగస్టు 2: ములుగు పట్టణంలో ఎస్సీ రిజర్వేషన్ల ఏబిసిడి వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పుపై ములుగు జిల్లా ఎమ్మార్పీఎస్ , నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ములుగు పట్టణంలో బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఇట్టి కార్య క్రమంలో ములుగు జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ రవీందర్, ఏ రఘు, బి సదయ్య, డి రాజు, బి రమేష్, కే అనిల్ కుమార్, ఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల ఆధ్వర్యంలో కానిస్టేబుల్ కు సన్మానం

## ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం



బచ్చన్నపేట పోలీస్ స్టేషన్లో ఫ్రెండ్లీ పోలీసుగా విధులు నిర్వహించిన హెడ్ కానిస్టేబుల్ రాజు కొడకండ్ల పోలీస్ స్టేషన్కు ట్రాన్స్ఫర్ అయినందున బచ్చన్నపేట మండల మాజీ సర్పంచులు వారికి శాలువతో సన్మానించి వీడ్కోలు పలికారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బచ్చన్నపేట మండలంలో ఫ్రెండ్లీ పోలీసుకు నిర్వచనం రాజు కానిస్టేబుల్ అని వారు ఇక్కడినుండి బదిలీపై వెళ్లడం బాధాకరమైన విషయమైనా వారు ఎక్కడ ఉన్నా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు బాలిరెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, మూషిని సునీత రాజు, కవిత రాజ నరసయ్య, కోనేటి స్వామి, ఖలీల్ బేగం అజాం, భవాని శశిధర్ రెడ్డి ,టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి, ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం

### పాల్గొన్న బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్రెడ్డి

## ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం





ఎస్సీ వర్గీకరణ అనుకూలంగా సుప్రీంకోర్టులో తీర్పు రావడంతో వెంటనే తెలంగాణలో ఇట్టి తీర్పును గౌరవిస్తూ వెంటనే అమలు చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికిజనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాలిరెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు శతాబ్దాల సుదీర్ఘ ఉద్యమ పోరాట ఫలితం, ఎంతోమంది అమరులైనారు వారి త్యాగాలు వృధా కాలేదు అన్నారు . కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో త్వరలో చేపట్టబోయే ఉద్యోగ నోటిఫికేషన్లు ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, ఎండి మసూద్, ఆకిరెడ్డి శ్రీధర్, జ్యోతి భాస్కర్ ,నల్ల మహేందర్, నీల రమేష్ ,ఎద్దు హరీష్, గుర్రపు బాలరాజు, గంగరబోయిన మహేందర్, నిమ్మ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం



బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎంఎస్పి మండల ఇన్చార్జ్ పాకల కుమారస్వామి ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ , ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి మరియు అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో 30 ఏళ్ల పోరాటాన్ని, ఆరు దశాబ్దాల మాదిగ జాతి ఆకాంక్షను నెరవేర్చిన మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ రిజర్వేషన్ల సమ పంపిణీకి, సామాజిక న్యాయానికి నిదర్శనంగా మారిందని ఈ విజయం మాదిగల విజయంగా, అమరవీరుల విజయంగా, ఉద్యమానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజల విజయంగా భావిస్తూ ఉద్యమానికి 30 సంవత్సరాలుగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా సామాజిక ఉద్యమ నమస్కారాలు అనంతరం బచ్చన్నపేట మాజీ మండల అధ్యక్షులు గిద్దల రమేష్ పాల్గొని 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పాల్గొని పనిచేసిన ప్రతి ఎమ్మార్పీఎస్ నాయకున్ని



ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉదయ్ కిరణ్,ఎంఎస్పి సీనియర్ నాయకులు అల్వాల నర్సింగరావు మాదిగ , సీనియర్ నాయకులు నల్ల అంజయ్య,మాదిగ వీహెచ్పీఎస్ మండల ఇన్చార్జ్ అల్వాల స్వామి మాజీ ఎంపీటీసీ అల్వాల ఎల్లయ్య, గంధమల్ల కిష్టయ్య, వేచరిని వెంకటేష్, అల్వాల అజయ్, రాగిచెట్టి కిషన్ , కర్రె శ్రీనివాస్, ఎర్రోళ్ల రాజు, గిద్దల కనకయ్య, బొట్టు గణేష్, మేడి రాజు, ఎర్రోళ్ల యాదయ్య, శ్రీపతి యాదగిరి, దేవయ్య, నల్ల శ్రావణ్ కుమార్, చల్ల పురం శ్రీకాంత్, కర్రె నరేష్, రావు రూపాయల బాల్నరసి, ఇరుగు మహేందర్, కర్రే బిక్షపతి, యాదగిరి, చెవిటి ఆనందం, కొమ్ము శ్రీకాంత్, అల్వాల నిఖిల్, అల్వాల ఉదయ్,సూర్య, మాజీ సర్పంచ్ గంధ మల్ల ఇస్తారి , ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల్ రాజు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల ఆధ్వర్యంలో కానిస్టేబుల్ కు సన్మానం

## ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం



బచ్చన్నపేట పోలీస్ స్టేషన్లో ఫ్రెండ్లీ పోలీసుగా విధులు నిర్వహించిన హెడ్ కానిస్టేబుల్ రాజు కొడకండ్ల పోలీస్ స్టేషన్కు ట్రాన్స్ఫర్ అయినందున బచ్చన్నపేట మండల మాజీ సర్పంచులు వారికి శాలువతో సన్మానించి వీడ్కోలు పలికారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బచ్చన్నపేట మండలంలో ఫ్రెండ్లీ పోలీసుకు నిర్వచనం రాజు కానిస్టేబుల్ అని వారు ఇక్కడినుండి బదిలీపై వెళ్లడం బాధాకరమైన విషయమైనా వారు ఎక్కడ ఉన్నా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు బాలిరెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, మూషిని సునీత రాజు, కవిత రాజ నరసయ్య, కోనేటి స్వామి, ఖలీల్ బేగం అజాం, భవాని శశిధర్ రెడ్డి ,టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి, ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.